# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త : ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిశారు. భద్రాచలం అసెంబ్లీ టికెట్ తెల్లం వెంకట్రావ్‌కు ఇవ్వద్దంటూ కోరడంతోపాటు చర్ల మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బోదబోయిన బుచ్చయ్యకు భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరినట్లు తెలిసింది. తొలుత ప్రభుత్వ విప్ రేగా కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 21, ఆగస్టు 2023 | 16 పేజీలు


# జర ఫైలం ..!



- ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు
- డెంగీ, మలేరియా, సాధారణ జ్వరాలు ప్రబలే అవకాశం
- పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అంటున్న వైద్యులు
- జాగ్రత్తలు పాటిస్తూ లక్షణాలు ముందే తెలుసుకుంటే త్వరగా నయం


వివరాలు 2లో..


ఖమ్మం, వైద్య విభాగం ప్రభాతవార్త : వానాకాలం ఆరంభంలో దోమల వలన వేలాది మంది సీజనల్ జ్వరాల బారినపడి ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితి. అనాఫిలిస్, క్యూలెక్స్, ఎడిస్, మన్సోనియా, ఆర్మిజరిస్ అనే ఐదు రకాల దోమల వల్లనే ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారు. ఆర్మిజరిస్ దోమల వలన వచ్చే జబ్బులు 90శాతం ప్రాణాంతకం కావు. కానీ మిగిలినవాటి వలన మనిషి ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది. ఈ దోమలు కుట్టడం వలన మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్‌గున్య, చిన్న పిల్లలకు మెదడువాపు వంటి అంటువ్యాధులు వస్తాయి.

# పోలీసులే లక్ష్యంగా మావోలు బూబీట్రాప్స్




2లో...


- నిర్వీర్యం చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన అల్లూరి జిల్లా ఎస్పీ, రంపచోడవరం ఓఎస్‌డీ,

భద్రాచలం, ప్రభాతవార్త : పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన బూబీట్రాప్స్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు నిర్వీర్యం చేశారు. దీనికి సంబంధించిన వివరాలను అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహింసింహా, రంపచోడవరం ఓఎస్‌డీ కే.వీ.మహేందర్‌రెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులు అలజడి సృష్టించాలనే నెపంతో, అదేవిధంగా ఎన్నికల సమయంలో పోలీసుల కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేస్తారనే ఉద్దేశ్యంతో పోలీసులను హతమార్చడమే లక్ష్యంగా మావోయిస్టులు మల్లంపేట అటవీలో అమర్చిన బూబీట్రాప్‌ను పోలీసులు నిర్వీర్యం చేశారని తెలిపారు.

# గడపగడపకు 'గడల' సూపర్‌హిట్




16లో...


# మాతా-శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణం అంటూ బంధువుల ఆందోళన




2లో...


కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: ప్రాణాలు పోయాల్సిన వైద్యులే తమ బిడ్డ ప్రాణాలు తీశారని... కడుపుతో ఉనన తమబిడ్డను ఆస్పత్రికి తీసుకొస్తే తల్లితో పాటు కడుపులో ఉన్న బిడ్డను కూడా డాక్టర్లే చంపేశారంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగిన సంఘటన రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... టేకులపల్లి మండలం బోడు పంచాయతీ మకంపాడ్ తండాలకు చెందిన గోన రూతు (25) ఆరు నెలల గర్భవతి.

# వర్షాకాలం.. జర పైలం ..!!

మొదటి పేజీ తరువాయి

ఈ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలిచి ఉండే నీటిలో గుడ్లు పెడతాయి. ఆ గుడ్లు 8రోజులలో పిల్లలుగా మారతాయి. నీరు నిల్వ లేకుండా చూసు కుంటే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు.

**సాధారణ జ్వరం, జలుబు...**

సీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మ క్రిముల వలన వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి, నీటి ద్వారా మానవ శరీరంలోకి సూక్ష్మ జీవులు ప్రవేశిస్తాయి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది. వైరల్ జ్వరం 3నుంచి వారం రోజుల వరకు ఉంటుంది. రుతుపవనాల రాకతో వర్షాలు జోరందుకునా న్నయి. కొన్ని ప్రాంతాలలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయితే రోజుల తరబడి నీరు నిల్వ ఉండేచోట దోమలు, సూక్ష్మ క్రి ములు వృద్ధి చెంది వ్యాధులకు కారకాలుగా మారే అవకాశముంది. ప్రధానంగా దోమలవ్యాప్తితో 5 రకాల వ్యాధులతోపాటు వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. ఈ క్రమంలో వానాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులు, లక్షణాలపై అవగాహన కలిగి ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వాటి బారి నుంచి సులువుగా బయటపడవచ్చని పేర్కొంటున్నారు.

**టైఫాయిడ్..**

వర్షాకాలంలో టైఫాయిడ్ కేసులు పెరిగే అవకాశం ఉంది. ఇది సాల్మోనెల్లా టైపీ బ్యాక్టిరియా వల్ల వస్తుంది. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వలన ఈ వ్యాది సోకుతుంది. చికున్‌గున్యా...చికున్ గునా య ఎడిస్ అనే దోమ వలన వస్తుంది. తలనొపి ్ప, వాంతులు, వికారంతోపాటు హఠాత్‌గా జ్వరం రావడం దీని లక్షణాలు. కీళ్ల నొప్పులు తీవ్రంగా ఉంటాయి. జ్వరం తగ్గినా ఈ నొప్పులు ఎక్కువ కాలంఉంటాయి. చికున్‌గున్యా సోకితే మొదటి రెండు, మూడురోజులు జ్వరం ఎక్కువగా ఉంటుంది. ఎడిస్ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో పడవేసిన పాత్రలు, ప్లాస్టిక్ వస్తువులు, పూలకుండీలు, డ్రమ్ములు, టైర్లు, ఎయిర్ కండిషన్లు, చెట్టుతొర్రల్లో ఎక్కువగా ఉంటాయి.

**మలేరియా..**

రోగగ్రస్తమైన ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన మలేరియా సోకుతుంది. మలేరియా రోగిని దోమ కుట్టి రక్తం పీల్చినపుడు రోగకారకమైన పరాన్నజీవి దాని కడుపులోకి ప్రవేశించి పెరుగుతుంది. ఆ దోమ మరో వ్యక్తిని కుట్టినపుడు పరాన్నజీవి ఆ వ్యక్తి రక్తంలోకి చేరి వ్యాధి స ంక్రమింపజేస్తుంది. మలేరియా 4రకాలుగా ఉంటుంది. ప్లాస్మోడియం వివక్స్, ప్లాస్మోడియం ఫాల్సిపరం, ప్లాస్మోడియం మలేరియా, ప్లాస్మోడియం ఓవలే. చివరి రెండు రకాలు చాలా అరుదుగా కనిపిస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్మోడియం వివక్ ్స వ్యాప్తి చెందింది. చలితో హఠాత్‌గా జ్వరం రావడం, 15నిమిషాల నుంచి గంట వరకు శరీర ఉష్ణోగ్రత 41 డిగ్రీల సెంటిగ్రేడ్(106 డిగ్రీలఫారన్‌హీట్) వరకు పెరుగుతూ ఉంటుంది. రోగికి చాలా వేడిగా, బలహీనంగా తీవ్రమైన తలనొప్పి రావడం, జ్వరం తగ్గిన తర్వాత బాగా చెమటలు వస్తాయి. ప్రతి 3, 4 గంటలకొకసారి లేదా 3నుంచి 4 రోజులకొకసారి జ్వరం వస్తూ పోతు ఉంటుంది.

**డెంగ్యూ..**

పగలు కుట్టే ఎడిస్ దోమల ద్వారా డెంగ్యు వస్తుంది. ఇది సాధారణ వైరస్ జ్వరం. వైరల్ ఫీవర్ మాదిరిగా అకస్మాత్తుగా జ ్వరం వస్తుంది. తగ్గినట్లు అనిపించి వారం పదిరోజుల్లో మళ్లీ తిరగబడుతుంది. తలనొప్పి, ఒంటినొప్పులు, కీళ్లనొప్పులు తీవ్రంగా ఉంటాయి. ఒక్కొక్కసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావం కలగడం వలన కాళ్లు, చేతులు, ముఖం, వీపు, ఉదరభాగాల చర్మంపై ఎర్రగా కందినట్లు చిన్న చిన్న మెటిమలు కనిపిస్తాయి. కండ్లనొప్పి, శరీరంపై చిన్న చిన్న దద్దుర్లు, జ్వరం లక్షణాలు ఉంటాయి. ఈ వైరస్ మనిషి రక్తంలోని తెల్ల రక్తకణాలను తింటుంది. దీంతో రక ్తకణాలు తగ్గి ప్రాణాలకు ప్రమాదం కలుగుతుంది.

**హెపటైటిస్ ఏ...**

వర్షాకాలంలో హెపటైటిస్ ఏ(కామెర్లు) వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇది కాలేయ కణాల్లో సంక్రమణ వలన కలుగుతుంది. ఈ వ్యాధికారక సూక్ష్మక్రిములు కలుషితమైన ఆహారపదార్థాలు, తాగునీటిలో కలిసి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాలేయ వ్యాధికారణంగా రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరుగుతుంది. దీని కారణంగా శరీర భాగాలు పసుపురంగులోకి మారుతాయి.

**ఫైలేరియా..**

ఫైలేరియా (బోదకాలు) వ్యాధి కూ ్యలెక్స్ దోమ ద్వారా వ్యాప్తి చెంది ఎవరికైనా సోకే ప్రమాదముంటుంది. తరుచువచ్చే జ్వరం, చంకలు, గజ్జ ల్లో బిల్లలు కట ్టడం, వెదురుపాముతో మొదలై క్రమేణా అవయవాల వాపునకు దారి తీస్తుంది. ప్రత్యేకించి కాళ్లు, చేతులు, స్థనాలు, వరిబీజం, బుడ్డ, జ్ఞానేంద్రియాలు పాడవడ ం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు. ఈ వ్యాధి ఎలాంటి పరిణామాలకు దారి తీయనప్పటికీ వ్యాధిగ్రస్తుల మానసిక వ్యధ, శారీరక ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. ఈ వ్యాధికారక క్రిమి శరీరంలోకి ప్రవేశించిన కొన్ని సంవత్సరాలకు లక్షణాలు బయటపడుతాయి. దీని నియంత్రణకు సంవత్సరానికి ఒక మోతాదు డిఈసి, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి. జిల్లాలో 6,835మంది బోదకాల వా ్యధిగ్రస్తులు ఉన్నారు. అందులో సూర్యపేట జిల్లాలోనే అధికం.

**మెదడువాపు ...**

మెదడువాపు వా ్యధి కూ ్యలెక్ ్స అనే దోమ కుట్టడం వలన వస్తుంది. ఈ వా ్యధి జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వైరస్ ద్వా రా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా అక్టో ్టబర్, నవంబర్ మాసాల్లో 4నుంచి 12 సంవత్సరాలలోపు పిల్లల్లో వస్తుంది. ఈ వ్యాధి చిన్న పిల్లలకు ప్రాణాంతకం. శాశ్వత అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది. పంట పొలాలలోని నీటి నిల ్వలలో ఈ దోమ వ్యాప్తి చెందుతుంది. మిర్యాలగూడ డివిజన్‌లోని అన్ని మండలాలతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి, గుండాల, ఆత్మకూర్(ఎం), మోత్కూరు మండలాల్లో ఈ కేసులు నమోదయ్యే అవకాశముందని వైద్యాధికారులు గుర్తించారు. ఈ వా ్యధి నివారణకు చిన్నారులకు టీకాలు వేయించాలి. పందులు, పక్షుల నివాసప్రాంతాలకు దూరంగా ఉంచాలి.

**సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు..**

- భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి.
- నిల్వపదార్థాలు, బయటి ఆహారం తినరాదు.
- తాజా పండ్లు తీసుకోవాలి
- పండ్లరసం, కొబ్బరినీళ్లు, సూప్ వంటివి తీసుకోవడం మంచిది.
- కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఆహారపదార్థాలపై మూతలుపెట్టాలి.
- వర్షంలో తడవకూడదు, తడిసిన బట్టల్లో ఎక్కువసేపు ఉండకూడదు.
- ఇండ్లను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసరాల్లో కొబ్బరిబోండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలి.
- నీళ్ల ట్యాంకులపై మూతలు సరిగా పెట్ ్టాలి
- ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లు, పూలకుండీలలో నీరు తరుచుగా మార్చాలి.
- శరీరం మొత్తం కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి. దోమలు కుట్టకుండా దోమతెరలు వినియోగించాలి.
- మాస్క్ తప్పనిసరిగా ధరించాలి.

# పోలీసులే లక్ష్యంగా మావోలు బూబీట్రాప్స్




మొదటి పేజీ తరువాయి

పోలీసులను లక్ష్యంగా అమరుస్తున్న ఈ బూబీట్రాప్స్ వలన అనేకమంది ఆదివాసీ ప్రజలు, మూగజీవాలు బలవుతున్నాయని, అనేక మంది క్షతగాత్రులయ్యారని వెల్లడించారు. అదేవిదంగా 7 బూబీట్రాప్స్‌తో పాటు మావోయిస్టుల లేఖలు, వారి సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ బూబీట్రాప్స్ స్వాధీన పరుచుకోవడంలో ప్రత్యేక పాత్ర వహించిన ఏఎస్పీ రాహుల్‌మీనా, చింతూరు సీఐ అప్పలనాయుడు, ఎటపాక సీఐ గజేంద్రకుమార్, చింతూరు ఎస్సై శ్రీనివాసరావు, ఎటపాక ఎస్సై పార్థసారథి, ఆర్ఎస్ఐ శివరాంబాబులను అభినందించారు. అదేవిదంగా డాగ్ స్వాడ్, యాంటీ నక్సల్ స్క్వాడ్, బీడీ టీం, సీఆర్‌పీఎఫ్ 41 బెటాలియన్, గ్రేహౌండ్స్ సిబ్బందిల ఆధ్వర్యంలో అనుక్షణం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అటవీ ప్రాంత ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ .. మావోయిస్టు పార్టీ నేతలకు అమాయక ఆదివాసీలు సహకరించవద్దని, వారి ప్రాంత సమీపంలో ప్రెషర్ కుక్కర్‌మైన్, బూబీట్రాప్స్‌లను గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా మావోయిస్టు పార్టీ నాయకుల సమాచారం తెలిస్తే పోలీసు వారికి తెలియజేయాలని, వారిని తగిన పారితోషకంతో పాటు, వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.





# మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మృతి

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 11వ తేదీన బీపీ పెరగడంతో కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లగా వారి సూచనల మేరకు అదే రోజు రాత్రి 11.42 గంటలకు మాతాశిశు ఆస్పత్రిలో చేరారు. సదరు గర్భిణీని పరీక్షించిన వైద్యులు తనకు బీపీ 160/100 ఉందని, ఇది చాలా ప్రమాదకరమని, వెంటనే హైదరాబాద్ వెళ్లాల్సిందిగా సూచించారు. రూతు భరనత నెల్లూరులో ఉండటంతో హైదరాబాద్ వెళ్లేందుకు నిరాకరించారని వైద్యులు తెలిపారు. వారం రోజుల వైద్యం అనంతరం 18వ తేదీన రూతు బంధువులను పిలిచి డాక్టర్ వెంటనే హైదరాబాద్‌కు వెళ్లాలని, లేని పక్షంలో తల్లిబిడ్డకు ప్రాణాపాయం ఉందని తెలిపారు. ఆస్పత్రికి చేరుకున్న రూతు భర్తతో చర్చించి రూతును మాత్రమే కాపాడగలమని వివరించి అబార్షన్ కోసం అతని అనుమతి తీసుకున్నారు. 19వ తేదీన లేబర్ రూంలో అబార్షన్‌కు సిద్ధం చేస్తుండగా బీపీ పెరగడంతో కార్డియాక్ అటాక్ జరిగి మృతి చెందిందని వైద్యులు బంధువులకు తెలిపారు. ఆగ్రహించిన బంధువులు వైద్యుల నిర్లక్ష్యమే అంటూ ఆందోళన చేశారు.

# బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**బిజెపిలో సాధారణ కార్యకర్త సైతం ఎమ్మెల్యే అయ్యే అవకాశాలు**

**ఖమ్మం జిల్లాలో బిజెపి అభ్యర్థుల విజయం కై కృషి**

**ఈనెల 27న కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా జిల్లా పర్యటన**

**గోవా రాష్ట్ర బి.జె.పి.ఎమ్మెల్యేలు పేమేంద్ర షేత్,కేదర్ జయప్రకాష్**




**ఖమ్మం,ఆగస్ట్20:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం అని గోవా ఎమ్మెల్యేలు భీమేంద్రసేత్ జయప్రకాష్ పేర్కొన్నారు ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటారని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని ఆ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని తెలిపారు బిజెపి పార్టీలో సామాన్య కార్యకర్త సైతం ప్రజాప్రతినిధి కాగలరని దానికి ఉదాహరణ తానేనని ఎమ్మెల్యే పేమేంద్రసేత్ పేర్కొన్నారు ఖమ్మం జిల్లాలో నియోజకవర్గాల్లో బూత్ కమిటీల్లో పర్యటించి బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహార నింపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు ఈనెల 27న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం జిల్లా పర్యటన విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రుద్ర ప్రదీప్ , శ్యామ్ రాథోడ్ , ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి , జిల్లా నాయకులు డాక్టర్ శీలం పాపారావు , మనీబాత్ రాష్ట్ర కోఆర్డినేటర్ జి. విద్యాసాగర్ , మహిళామోర్చాజిల్లా అధ్యక్షురాలు దొడ్డా అరుణ , దిద్దుకూరి వెంకటేశ్వరావు , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , దీకొండ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

*కోదాడ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 29 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న మున్సిపల్ ఏఈ కోట్ల చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రాత్రి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి 11 గంటల సమయంలో ఇ ంటికి తిరిగి వచ్చారు. ఈ మధ్య సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి మెయిన్‌డోర్ బలవంతంగా తెరిచి ఇంట్లో బీరువాలో దాచుకున్న 29 తులాల బంగారు ఆభరణాలు దొ ంగిలించుకుపోయారన్నారు. కోట్ల చంద్రశేఖర్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లూస్ టీం పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

*నడిగూడెం, ఆగస్టు 20 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశాభివృద్దికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఐటి రంగాన్ని ఎంతో అభివృద్ది చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ఫీజు చెల్లించాలి

*నడిగూడెం, ఆగస్టు 20 ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ 2022-23 విద్యా సంవత్సరంలో ఇంతకు ముందు పరీక్షలు రాసి ఫెయిలైన అభ్యాసకులు ఈ నెల 21 నుండి 30వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించి రశీదును పాఠశాలలో అందజేయాలని ప్రధానోపాధ్యాయుడు, కోఆర్డినేటర్ శోభన్‌బాబు తెలిపారు. వివరాలకు అభ్యర్థులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొని వ్యక్తి మృతి

*పెన్‌పహాడ్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దూపహాడ్ గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటలోని రాజీవ్‌నగర్‌కు చెందిన పిడమర్తి మల్లయ్య ఫంక్షన్ నిమిత్తం గరిడేపల్లి వెళ్లి వస్తున్న క్రమంలో సీఎం కెసిఆర్ సభకు వెళ్లి వస్తున్న మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన ట్రాక్టర్ దూపహాడ్ గ్రామ శివారులో ఢీకొనడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న వగ్గు నర్సయ్యకు తీవ్ర గాయాలయా య్యి. మల్లయ్య మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగింది.

## కమలమ్మకు నివాళులు

*తల్లాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వెంగన్నపేట మాజీ సర్పంచ్ అనుమోలు బుద్దిసాగర్ తల్లి కమలమ్మ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఆదివారం దశదిన కర్మ కావడంతో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మట్టా దయానంద్, సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావు, సుధాకర్, రిటైర్డ్ ప్రొఫెసర్ వి. వెంకట రామారావు, రేజర్ల సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, మువ్వా మురళి, సర్పంచ్ బండారు ఏడుకొండలు తదితరులున్నారు.

## దేశాన్ని ప్రగతిబాటలో నడిపిన అజరామరుడు రాజీవ్‌గాంధీ

*మరిపెడ, ఆగస్టు20, ప్రభాతవార్త*

భారతదేశ ప్రజల కొరకు అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దీన్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన ఊపిరి ఉన్నంత వరకు దేశ ప్రజల కొరకు నిర్విరామంగా శ్రమించిన ధీరుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఈ జయంతి వేడుకల్లో నాయకులు ముదిరెడ్డి వీరారెడ్డి, వెంకటిరెడ్డి, ఉపేందర్, లింగయ్య, రంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త*

సుజాతనగర్ నుండి అన్నపురెడ్డిపల్లి మీదుగా కాకినాడకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్సై షాహినా చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్బంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు తెలుపుతూ రెండు టాటా ఏస్ వాహనాలలో సుమారు 80 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా అదుపులోకి తీసుకోవటం జరిగిందని, వారిని విచారించి ఐదుగురు వ్యక్తులపైకేసు నమోదు చేసి వాహనాలను, బియ్యాన్ని సీజ్ చేయటం జరిగిందన్నారు. నిబ ంధనలకు విరుద్దంగా అక్రమాలకుపాల్పడితే ఎంతటి వారినైనా వదిలేది లేదని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట కానిస్టేబుల్స్ రామారావు, జీవన్, సిబ్బంది ఉన్నారు.

## పులిచర్లను మండల కేంద్రంగా ప్రకటించాలి

*పెద్దవూర, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

పులిచర్ల గ్రామపంచాయతీని మండలంగా ఏర్పాటు చేయాలని చుట్టు పక్కల గ్రామపంచాయతీ నుండి దీక్షలో పాల్గొ నడం జరిగింది. మండల సాధన సమితి సభ్యులు గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పులిచర్ల గ్రామపంచాయతీకి ఉన్న పది, పన్నెండు గ్రామసర్పంచ్‌లు మండలం కావాలని కోరుకుంటూ అదేవిధంగా పులిచర్లలో బీసీహాస్టల్, ఎస్‌బిఐబ్యాంకు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి వరకు నాలుగు కూడలిరోడ్డు గా ఉన్నాయి. అన్ని వసతులు మండలానికి సరిపోయే అన్ని వసతులు మండలానికి సరిపోయే అన్ని వసతులు వివిధ మండలాలకు బిల్డింగ్ కట్టడానికి సరిపోయేంత వసతులు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి గ్రామపంచాయతీని మండలంగా ఏర్పాటు చేస్తే చుట్టూ 3వేలుగా జనాభా ఉన్న పులిచర్లకు అనుసంధానంగా సాగే వివిధ రకాల వ్యాపారాలు సాగుతూ ఉంటాయి. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి శ్రీధర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఉపసర్పంచ్ చిరంజీవి, నాగయ్య, చెన్నారెడ్డి, దేవసాని జగాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీకి యత్నం



*కోదాడ టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఆదివారం పట్టపగలే దొంగలు ఒక ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించి విఫలమైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పందిరి గోపిరెడ్డి టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం శుభకార్యం నిమిత్తం కుటుంబ సభ్యులతో వేరే ఊరుకు వెళ్ళ గా గమనించిన అపరిచిత వ్యక్తులు గేటు, మెయిన్‌డోర్ తాళాలను పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని గమనించిన ఎదురింటి వ్యక్తి అనుమానంతో ఇంటి యజమానికి ఫోన్లో విషయాన్ని తెలిపి ఆ ఇంటి వద్దకు వెళ్లి సదరు వ్యక్తులను ఎవరని ప్రశ్నించగా ఆ వ్యక్తులు అతనిని చూసి గన్ చూపించి బెదిరించి అతని ఫోన్‌ను లాక్కొని మహీంద్రా వాహనంలో పారిపోయినట్లు తెలిపారు. యజమాని పోలీసులకు ఫోన్ చేయడంతో డిఎస్పీ ప్రకాష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం సూర్యాపేట నుండి క్లూస్ టీం వచ్చి ఆధారాలను సేకరించారు. బాధితుని ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని డిఎస్పీ ప్రకాష్ పట్టణ ప్రజలకు సూచించారు. గ్యాస్ స్టవ్ బాగు చేస్తామని ఇతర ఇంటికి సంబంధించిన పనులు చేస్తామని వచ్చే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# నేరాలు-దారుణాలు

## పట్వారిగూడెంలో వరుస చోరీలు

*దమ్మపేటరూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పట్వారిగూడెంలో గత మూడు నెలల నుండి వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు ఇండ్లలోని నగదును అపహరించుకుపోతున్నారని స్థానికులు వెల్లడించారు. గత నాలుగురోజుల క్రితం పట్వారిగూడెం కు చెందిన ఓ సామాన్య రైతు ఇల్లు కొనుగోలు చేయడానికి అప్పుగా తెచ్చుకున్న నగదు 3 లక్షల రూపాయలను తన బీరువాలో భద్రపరుచుకోగా అట్టి సొమ్మును అపహరించుకుపోయినట్లు భాదితులు తెలిపారు. అదే విదంగా గత నాలుగు నెలల క్రితం కూడా చోరీలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. స్థానిక మండల పోలీసులు పట్వారిగూడెం పై దృష్టి సారించాలని కోరుతున్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మృతి



*ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 20*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సిపిఐ సీనియర్ నాయకులు వంగాల పెద్ద వెంకటేశ్వర్లు ట9 93) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పూలమాలల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి పారుపల్లి యంగల ఆనందరావు, సిపిఐ మండల నాయకులు పారుపల్లి నర్సింహారావులు వెంకటేశ్వర్‌రావు భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించారు. ఆయనకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు , సొసైటీ డైరెక్టర్ ఏనుగు గాంధీ, కొంగర రామారావు, ఉప సర్పంచ్ పారుపల్లి కరుణ, కొంగర కృష్ణయ్య, బ్రాహ్మణపల్లి శాఖ కార్యదర్శి గుడిదె కృష్ణ, మాజీ సర్పంచ్ గుడిదె శేషులు, సొసైటీ డైరెక్టర్ వంగల శివపార్వతి, వెంకటేశ్వరరావు కుమారులు వంగాల వెంకటేశ్వర్లు, వంగాల రామారావు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## చెరువులో మునిగి వ్యక్తి మృతి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*





చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రామన్నగూడెం గ్రామానికి చెందిన నారం మంగరాజు(36) తన మిత్రునితో కలిసి మండలంలోని గంగారం చెరువు వద్దకు చేపలు పట్టేందుకు వెళ్ళాడు. ఈ క్రమంలో చేపలు పడుతుండగా చెరువులో బాతు కనిపించడంతో దానిని పట్టుకునేందుకు ప్రయత్నించిన క్రమంలో మంగరాజు మునిగిపోగా మరో వ్యక్తి బయటపడ్డాడు. నీటిలో మునిగిన మంగరాజు ఆచూకి కోసం స్థాని కుల సహాయంతో గాలించగా సాయంత్రం బయటపడ్డాడు. ఈత కొడుతున్న క్రమంలో కాళ్ళకు నాచు చుట్టుకొని మంగరాజు మునిగి మృతిచెంది ఉండవచ్చునని తెలుస్తోంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తు న్నారు.

వార్త CLASSIFIEDS వార్త
SITUATION VACANT
★ WANTED ASSOCIATE OFFICERS.Anyone with team or speaking skills. Income > 30K.Call 6300595647. (Ro.No.22556)
గమనిక




# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

అశ్వాపురం,ఆగస్టు20,(ప్రభాతవార్త.

భారతరత్న, దివంగత భారత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొండికుంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒరుగంటి మాట్లాడుతూ అతిపిన్న వయసులో రాజీవ్ దేశప్రధాని అయ్యారని, జాతీయ విద్యావిధానంలో సమగ్ర మార్పుచేశారని, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, టెలికాం రంగాన్ని విస్తరించారని, 18సంవత్సరాలకు ఓటుహక్కు



కల్పిస్తూ, యువత రాజకీయాలలో చురుకుగా పాల్గొనేందుకు సంస్కరణలు చేపట్టారని అన్నారు. శ్రీలంకలో భారత శాంతి పరిరక్షక దళం ప్రమేయానికి ప్రతీకారంగా 1991మే 21న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం సభ్యుల బెల్ట్‌బాంబుకు బలయ్యారని దేశంకోసం తనప్రాణాన్నే పణంగా పెట్టిన మహానేతగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు కొండాబత్తుల ఉపేందర్, తూము వీరరాఘవులు, కందిమళ్ళ రాంరెడ్డి, పులసాని రాంరెడ్డి, తోట నాగయ్య, బచ్చు వెంకటరమణ, మచ్చ నర్సింహారావు, పాములు, సంద్ర లక్ష్మణ్, బొల్లం ఐలయ్య, సబ్బా పిచ్చయ్య, ఎస్‌కె మోసిన్, బొల్లినేని సురేష్, దోసపాటి చింటూ, కోలా సుశాంత్, తోట విష్ణు, కుంజా జాను తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమోహన్,పూర్ణచందర్‌రావులకు ఘన సన్మానం



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20 :

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటో గ్రఫీ డే సందర్భంగా మణుగూరు పట్టణంలో గాజుల పూర్ణచందర్‌రావు, వి.కృష్ణమోహన్‌లను ఘనంగా సన్మానించినట్లు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు, కాంతాచారి, కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుర్రికి ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20 :



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ పీఏసీఎస్ ఛైర్మన్ అవార్డు గ్రహీత కుర్రి నాగేశ్వరరావును ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, వి.కృష్ణమోహన్, కాంతాచారి, మంచన వెంకట్, సొసైటీ కార్యదర్శి జ్ఞానదాసు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాదివేశారని, కప్యూటర్, టెలికాం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని గ్రామ, గ్రామానికి టెలిఫోన్ సదుపాయం, పంచాయితీ రాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అత్తే సత్యనారాయణ, మిట్టపల్లి నితిన్, నాగబండివెంకటేశ్వర్లు, చందా వెంకటరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల ఆపద్బాంధవుడు...

### -మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20 :



భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్, కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీరం సుధాకర్‌రెడినడ, కొత్తపల్లి సత్యనారాయణ, కొర్స ఆనంద్, ముక్కెర లక్ష్మన్, కలబోయిన మాధవరావు, మేదర వాసవీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వవిద్యార్థులు గేటు బహుకరణ

అశ్వాపురం,ఆగస్టు20,(ప్రభాతవార్త.



అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1992–93 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలకు 60వేల రూపాయల విలువైన ఐరన్‌గేటును బహూకరించారు. పాఠశాల అభివృద్దికి ఇతోధికంగా కృషిచేస్తున్న పూర్వవిద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అభినందించారు.

## అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్ర ముందంజ

### -పినపాకలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రభుత్వ విప్ రేగా

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 20 :



మండలంలోని పాతరెడ్డిపాలెం, జానంపేట, మల్లారం గ్రామపంచాయతీల్లో సుమారు రూ.8.62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పాతరెడ్డిపాలెం నుండి చింతల బయ్యారం వరకు రూ.1.87 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులకు, జానం పేట నుండి అమరారం వరకు రూ.75లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులకు, భూపతిరావుపేట నుండి ఆర్అండ్‌బీ రోడ్డు వరకు రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, మల్లారం నుండి వెంకటేశ్వరపురం వరకు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గొట్టెల్ల ఆర్అండ్‌బీ రోడ్డు నుండి చిన్నరాజుపేట వరకు రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణం పనులకు శంకు స్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పనులు పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైఎస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, కార్యదర్శి సత్తిబాబు, రవిశంకర్‌వర్మ, వెంకట్‌రెడ్డి, కొటేటి భవానీశంకర్, దాట్ల వాసుబాబు, బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 20 :

మాజీ ప్రధాని, భారత రత్న, స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు నందు పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పొన్నగంటి సమ్మయ్య, పోలెబోయిన శ్రీవాణి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, మునిగల బాలకృష్ణ,



కొడేరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం సాయంత్రం మండల పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాణిజ్యం, సరఫరా, విదేశీ వ్యవహారాలు, పరిశ్రమలు, కంపెనీ వ్యవహారాలు, శాస్త్ర, సాంకేతిక, అణు విద్యుత్తు, అంతరిక్షం, ఎలక్ట్రానిక్స్, సముద్రాభివృద్ధి, సిబ్బంది, పరిపాలన సంస్కరణలు, క్రీడలు, యువజన వ్యవహారాలు, సంస్కృతి, పర్యాటకం, పౌర విమానయానం మొదలైన మంత్రి శాఖల బాధ్యతలను చేపట్టి ఎంతో సమర్ధ వంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, నాయకులు మల్లెల



లక్ష్మణరావు, శీలం వెంకటరామిరెడ్డి, దేవరకొండ శ్రీనివాసరావు, బాణావత్ శ్రీనివాస్‌రావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, గుడేటి బాబురావు, నంద్రు జనార్దన్, దేవరకొండ అనిల్‌కుమార్, బుర్ర వెంకట్ నారాయణ, దేవరకొండ ఏడుకొండలు, గుడేటి నాగేశ్వరరావు, పగిడిపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో దయానంద్ ఇంటింటి ప్రచారం

## మూడు గ్రామాల్లో మోటార్ సైకిల్ ర్యాలీ

తల్లాడ, ఆగస్టు 20, ప్రభాత్తవార్త

తల్లాడ మండలంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోతో



ప్రచురించిన బ్రోచర్లను ఆదివారం ఇంటింటికి



వెళ్ళి నాయకులకు వివరించారు. ముందుగా అన్నారుగూడెంలో కాంగ్రెస్ శ్రేణులను కలిసి ద్విచక్ర వాహనంపై గోపాలపేట వెళ్ళారు. అక్కడ రాజీవ్‌గాంధి జయంతి సందర్భంగా గ్రామ సిపిఎం సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావుతో కలిసి కేక్ కట్ చేయగా కేక్‌ను సర్పంచ్ దయానంద్‌కు తినిపించారు. అక్కడ ఆయన ఇంటింటికి వెళ్ళి అక్కడ్నుండి నర్సింహారావుపేటకు ర్యాలీగా వెళుతుండగా మార్గమద్యంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడి, వారితో కలిసి కలుపు తీశారు. ఏది ఏమైనా మూడు గ్రామాల్లో ఆదివారం పాల్గొన్న కార్యక్రమం ఆశక్తిగా మారగా కార్యకర్తలు ఊహించినదానికంటే ఎక్కువ మంది హాజరయ్యారు. ఆయన వెంట వడ్డే రామారావు,



మారెళ్ళ మల్లిఖార్జున్, పొన్నం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట సమీకృత కలెక్టరేట్ కార్యాలయల సముదాయం ప్రారంభం

సూర్యాపేట,ఆగస్టు 20,ప్రభాతవార్త

:సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అద్భుతమైన పనితీరును ప్రదర్శిస్తూ మనందరం చేసిన కృషి ఫలితం తో మానవాభివృద్ధి సూచికల్లో, దేశంలోనే పెద్ద రాష్ట్రాలలో తెలంగాణ తలసరి ఆదాయం లో నెంబర్ 1 గా నిలవడం మన ప్రగతికి గీటు రాయి అని మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు .జట్టు కట్టి పని చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో రుజువు చేశామని దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సూర్యాపేటలో 100 కోట్లకు పైగా మంజూరు అయిన నూతన కార్యాలయాలను ప్రారంభించుకున్న సందర్భంలో ప్రజాలకు ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.సూర్యాపేట జిల్లా కావటం ఒక్క చరిత్ర అదే రాష్ట్రంలో నేటి వరకు 23 జిల్లాల కార్యాలయ సముదాయంలను ప్రారంబించుకున్నాం.మరో రెండు రోజుల్లో మెదక్ జిల్లాలో 24 వ జిల్లా కార్యాలయ సముదాయం ను ప్రారంబించుకుంటున్నా మని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో శాశ్వత కలెక్టర్ , కార్యాలయాల నిర్మాణాల పట్ల చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారని కొన్ని రాష్ట్రాలలో అసెంబ్లీ,సెక్రటేరియెట్ కార్యాలయాలు కూడా ఈ స్థాయి లో లేవని ఈ కృషి లో జిల్లా మంత్రులు ,పార్లమెంట్ సభ్యులు ,శాసన సభ్యులు ,ఉద్యోగులు పాలుపంచుకున్నారని అభినందించారు .ప్రగతి కాముకులు ,పనిమంతులు ,బుద్ధిమంతులు రిలాక్స్ కావొద్దని చేరుకోవడానికి ప్రయాణం ప్రారంబించి చేరుకున్నామని అన్నారు..మనం సాదించిన ప్రగతికి రిలాక్స్ కావొద్దని చాలా అద్బుతాలు సాదించాల్సి ఉందని అన్నారు.సామాజిక, ఆర్దిక అసమానతలు, ప్రజల మధ్య అంతరం లు తగ్గిపోయి అందరూ గొప్పగా జీవించే పరిస్థితులు



రావాలన్నారు.తెలంగాణలో ఆకలి చావులు లేవు, పస్తులు లేవు ,ఆత్మహత్యలు లేవు.ప్రజలను బాధ పెట్టె హృదయ విచారకర పరిస్థితులు లేవు.పట్టుపట్టి మిషన్ భగీరథ ద్వారా పట్టుపట్టి నీళ్ళు తీసుకొచ్చాము .ఆరోజు దుశ్చర్ల సత్యనారాయణ ప్రధాన మంత్రి దృష్టికి తీసుకొనిపోయి ఫ్లోరోసిస్ అనే మహమ్మారిని రూపు మాపాలని బ్యాంక్ ఉద్యోగం వదిలి సమాజం కోసం పోరాడాడు అని ముఖ్యమంత్రి గుర్తు చేశారుఎందరో పోరాటం చేసిన ఫలితంగా రాష్ట్రం రావటం ఖిజీరోఖి ఫ్లోరోసిస్ రాష్ట్రం గా తెలంగాణ రాష్ట్ర మని కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేట్ ఇచ్చినదని ఈ ఘనత మిషన్ భగీరథ ఇంజనీర్ లు, సిబ్బందికి దక్కుతుందన్నారు .మన రాష్ట్రం లో ఉన్న హాస్పిటల్స్ ,మెడికల్ కాలేజ్ లు ఏర్పాటు దేశం లో ఎక్కడ ఏ రాష్ట్రంలో లేవని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు అన్నారు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్ మేరకు ముఖ్యమంత్రి మార్గదర్శకం లో రాష్ట్ర పభుత్వ ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తారని తెలిపారు.తెలంగాణ ముఖ ద్వారం సూర్యా పేట జిల్లాలో 21 ఎకరాలలో 64.94 కోట్ల రూ.ల వ్యయం తో నిర్మించిన జిల్లా కార్యాలయాల సముదాయం కొత్తగా ప్రారంభించు కోవడం సంతోషకరం అన్నారు.30 జిల్లాలో నూతన జిల్లా కార్యాలయాల సముదాయాలు పనులు ప్రారంభించి22 జిల్లాల్లో ఇప్పటికే పూర్తి చేసి ప్రజలకు పాలనను అందిస్తున్నామని అన్నారు. సూర్యాపేట జిల్లాలో నేడు 23 వ జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభించు కోవడం సంతోషకరం అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నేడు 30 కోట్ల వ్యయం తో నిర్మించిన సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్ దేశం లోనే గ్రీన్ వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్ అన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల స్నేహ పూర్వక ప్రభుత్వమని ,2014 లో తెలంగాణ ఇంక్రిమెంట్ మంజూరు చేసినట్లు,7 సం.లలో రెండు పి. అర్.సి.లు ప్రభుత్వం అమలు చేసినట్లు తెలిపారు.అదే విధంగా పదవీ విరమణ వయస్సు ను 61 సం.లకు పెంచినట్లు తెలిపారు.కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు లను కూడా క్రమబద్ధీ కరణ చేసినట్లు ఆమె తెలిపారు.2601 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించినట్లు ,వి.అర్. ఏ లను కూడా వివిధ శాఖలలో కేటాయించి ఉద్యోగుల సర్వీసులను క్రమ బద్ధీకరణ చేశామని అన్నారు. ప్రొబేషన్ లో ఉన్న 12769 మంది జూనియర్ పంచాయతీ కార్య దర్శులను పని తీరు మదింపు చేసి రెగ్యుల రైజ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దేశం లోనే అత్యధిక. వేతనాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రోడ్ల భవనాలు, రవాణా శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు గాధరి కిషోర్, సైది రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దీపిక యుగంధర్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, జిల్లాలోని ప్రజాప్రతినిధులు రాష్ట్రస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బూత్ కమిటీ ఇన్‌ఛార్జీల సమావేశం



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 20

మండలంలోని ఆళ్లపాడులో బూత్ కమిటీ ఇన్‌ఛార్జీల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో బోనకల్ మండల బూత్ ఇన్‌ఛార్జీలు కర్నాటి రామకోటేశ్వరరావు, కందులపాపారావులు కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు గ్రామ శాఖాధ్యక్షులు బుంగరాములు, సీనియర్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, గీత కార్మిక సంఘం అధ్యక్షులు కందుల సత్యం, మూడో వార్డు మరీదు నాగభూషణం, సొసైటీ డైరెక్టర్ మరీదు వెంకటరావు, ఎస్సి సెల్ గ్రామశాఖాధ్యక్షులు వేల్పుల రమేష్, బీసీ సెల్ గ్రామాశాఖాధనయక్షులు మరీదు రోశయ్య, మరీదు ప్రసాద్, మైనార్టీ గ్రామ నాయకులు షేక్ నాగుల్ మీరా, మల్లాది లింగయ్య, కాలసాని ఐతం, కాలసాని నాగేశ్వరరావు, వేల్పుల హనుమంతరావు, మెండితోక ఆదం, మొండితోక రోశయ్య, మొండి తోక జమలయ్య, మొండితోక రాము, వేల్పుల అనిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హెల్త్‌కేర్ క్యాంపు



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 20

మండలంలోని తూటికుంట్ల పంచాయతీ కార్యాలయంలో సిఎస్‌సి వారి హెల్త్ కేర్ క్యాంపు నిర్వహించారు. లబ్దిదారులకు రిపోర్టులను సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, బోనకల్ ఎంపిపి సౌభాగ్యమ్మ, శిబిరంలో దాదాపు 50 రకాల పరీక్షలు నిర్వహిస్తూ, వైద్య పరీక్షలు లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా చేస్తున్నట్టు తెలిపారు. క్యాంప్ ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న వారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్డు ఉన్న వారు దాని ప్రాధాన్యత తెలుసుకుని శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డాక్టర్ సాయికిరణ్, వైద్యబృందం చేస్తున్న వైద్య సేవల గురించి అభినందించారు.

## జమలాపురంలో ముత్యాలమ్మ బోనాలు



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

జమలాపురంలో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ భోనాలు నిర్వహించారు. అమ్మవారు శోభాయాత్రగా గ్రామం అంతా మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని బొడ్రాయి వద్దకు వచ్చి ముత్యాలమ్మకు బోనాలను సమర్పించారు. గ్రామసర్పంచ్ మాల్పూర్ స్వప్న, సొసైటీ అధ్యక్షులు మూల్పూరు శ్రీనివాసరావులు బోనాలను అమ్మవారికి సమర్పించారు. గ్రామస్తులందరూ అమ్మవారికి బోనాలను సమర్పించారు.




# ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లండి... ముర్ముగోవా శాసనసభ్యులు సంకల్ప్ అమోన్కర్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

బీజేపీ కేంద్ర నాయకత్వం చేపట్టిన మేరా మట్టి... మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గానికి విచ్చేసిన గోవా రాష్ట్రం ముర్ముగోవా ఎమ్మెల్యే సంకల్ప అమోన్కర్





లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం పట్టణంలోని ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొనగని మాట్లాడారు. ప్రజల్లోకి విస్తృతంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లేలా ప్రచారం చేయాలని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, రంగా కిరణ్, జోగు ప్రదీప్, కోనేరు నాగేశ్వరరావు, లక్ష్మణ్ అగర్వాల్, పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, భూక్యా రాజేష్, వెంకటేశ్వర్లు, జైన్ , రమేష్ బాబు, నిర్మలాదేవి, రంజిత్, హరిహరన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో ఎడవల్లి కృష్ణ

*చుంచుపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*



మండలంలోని చుంచుపల్లితండాలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొనగన్నారు. తండా ప్రజలు ఎడవల్లికి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు నియమ నిష్టలతో పెళ్లికాని యువతులు ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. అనంతరం మహిళలతో కలిసి ఎడవల్లి నృత్యాలు చేశారు. బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, డాక్టర్ శంకర్ నాయక్, చుంచుపల్లి తండా మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## గౌతంపూర్ పంచాయతీలో గ్రామ కమిటీ సమావేశం

*చుంచుపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో కొత్తగూడెం నియోజకవర్గం



జనరల్ సెక్రటరీ టీఎన్ మూర్తి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పెండింగ్లో ఉన్న గ్రామ కమిటిలను త్వరితగతిన పూర్తి చేస్తామని, జిల్లాలోమాలవమానాడును బలోపేతం చేస్తామని, తద్వారా మాలలను చులకనగా చూసేటటువంటి రాజకీయ పార్టీలకు బుద్ది చెపానతమని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వు నియోజకవర్గఆల్లో ఏ రాజకీయ పార్టీ అయితే మాలలకు పెద్దపీట వేస్తుందో, వారికి తమ మద్దతు ఉంటుందని అన్నారు. చెవుల బాలకృష్ణ, జిల్లా యువజన అధ్యక్షుడు నాగల్లి మధు, గుడివాడ రాము, రామవరం అధ్యక్షుడు దాసరి అశోక్, కార్తీక్, గుడిగంట కనకయ్య, అమృతరావు, ఒడేలు, సంపత్, రమేష్, లక్ష్మణ్, రాజలింగం, మహేష్, రాకేష్లు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెలే కాంతారావు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు కరకగూడెం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు బీటి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు,ఆర్అండ్బీ రోడ్ తాటిగూడెం నుంచి గాంధీనగర్ వరకు సుమారు 1 కోటిరూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు,వెంకటాపురం గ్రామ పంచాయితీలోని పాపాయిగూడెం గ్రామంలో సుమారు 3 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించ నున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది,పోలుకమ్మతోగు గ్రామం నుండి దోమెడ గ్రామం వరకు సుమారు 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కరకగూడెం నుంచి మెట్లగూడెం వరకు సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన లగడపాటి

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*



మండలంలోని సంజయ్నగర్కు చెందిన భూక్యా ప్రకాష్ ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ లగడపాటి రమేష్చంద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా ప్రముఖ వ్యాపార వేత్త కాశీ విశ్వనాథం మృతి వార్త తెలుసుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*



మండలంలోని మునియా తండాకు చెందిన బట్టు బాలు అనే వ్యక్తి పాముకాటుకు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మునియాతండాకు చెందిన బట్టు బాలు శనివారం రాత్రి బాత్రూంకి వెళ్లి వచ్చి పడుకున్నాడు. ఏదో కుట్టినట్లు అనిపించందని భార్యకు చెప్పాడు. చెప్పిన అరగంటలోనే మృతి చెందాడు.

## ఘనంగా రాజీవ్గాంధీ జయంతి

*జూలూరుపాడు, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో కాంగ్రెస్పార్టీ జిల్లా నాయకుడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరి మధుసూధన్రావు, ముత్తిన్ని రామయ్య, నర్వినేని పుల్లారావు, లకావత్ లచ్చు నాయక్, పోతురాజు నాగరాజు, దుద్దుకూరి వెంకటయ్య, మందా బాబు, యలమద్ది కామేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా అనేక విప్లవాత్మక రంగాలలో పునాదులు వేసిన దివంగత నేత, మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నాగినేనిప్రోలు పంచాయతీ పరిధిలో రాజీవ్ గాంధీ జయంత్రి వేడుకలు నిర్వహించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ కాంగ్రెస్ యంత్రాంగం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్గాంధీ, బూర్గంపహాడ్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మందా నాగరాజు, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా సుగుణ, యువజన కాంగ్రెస్ నాయకులు హరీష్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం సేవా సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*భద్రాచలం, ప్రభాతవార్త :*

నేనుసైతం స్వచ్ఛందసేవా సంస్థ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. గత పది సంవత్సరాలుగా నేనుసైతం స్వచ్ఛందసంస్థ పేరుమీద భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ వృద్ధులకు, దివ్యాంగులకు ఆసరగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాకాల దుర్గాప్రసాద్, డి.ఆర్.సరోజిని, ఉదయ్, బోగాలశ్రీనివాసరెడ్డి, నేనుసైతం సంస్థ అధ్యక్షురాలు బి.సావిత్రి, టి.రాజేశ్వరరావు, అజీమ్, శ్రీనివాసరెడ్డి, పెదరాజు, తిరుమలరావు, రాజాశ్రీనివాసరావు, బండారు శరత్బాబు, వసువులేటి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, భవిత తదితరులు పాలొన్నారు.



# బీఎస్పీకి పెరుగుతున్న ఆదరణ

**- రాజ్యాధికారం సాధించాలంటే కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, ఆగస్టు 20 - (ప్రభాతవార్త): బీఎస్పీ పనార్టీ సిద్దాంతాలను నమ్మి పార్టీలోకి వచ్చే ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో పెద్ద ఎత్తున బహుజన యువజన గర్జన కార్యక్రమం నిర్వహించారు. వినయ్ నేతృత్వంలో సుమారు 500 మంది యువకులు, కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి బీఎస్పీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలో బీఎస్పీలో గెలువు ఖాయమైందని, అధికార పార్టీ నాయకులకు ఎప్పుడైతే ఓటమి భయం వెంటాడుతుందో అప్పుటే అభద్రతాభావం నెలకొందన్నారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు లేకుండా ఏ పార్టీ మనుగడ సాగించలేదని గుర్తు చేశారు. కేవలం బహుజన సమాజ్ పార్టీపై ఆగ్రహంతో కుల వివక్షతతో వ్యవహరించే నాయకుల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోను, బన్ను, అసురాద్, దీక్షితులు, గంధం మల్లికార్జున్‌రావు, బండి రమణి పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి



కొత్తగూడెం, ఆగస్టు 20 - (ప్రభాతవార్త): ఈ నెల 21వ తేదీన సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని అన్నారు.

## మన వ్యాపారాలకు చెక్‌పెట్టే రోజులు అతిత్వరలో ఉన్నాయి... జాగ్రత్త...!!

**- కార్పోరేట్ సంస్థలను దూరం పెడదాం**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):





మనకు వారస త్వంగా వస్తున్నర్న వస్త్ర, కిరాణా, డిస్ట్రిబ్యూటర్స్, ఎలక్ట్రానిక్స్, టైల్స్, బంగారం, వెండి, మొబైల్స్, కూరగాయలు, పండ్లు తదితర వ్యాపారస్తులందరికీ కార్పోరేట్ సంస్థలు, ఆన్‌లైన్ వ్యాపారాల దూకుడుతో మన వ్యాపారాలకు చెక్ పెట్టే రోజులు అతి త్వరలో రాబోతున్నాయని, అందరూ తస్మాత్ జాగ్రత్త అంటూ చిరువ్యాపారులు, వ్యాపార సంఘాలు రూపకరనత మొరిశెట్టి భవాని ప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరా శ్రీధర్‌లు తెలిపారు. ఏ ఊరిలో చూసినా కార్పోరేట్ సంస్థలు అత్యాధునిక హంగులతో వ్యాపారాలను ఏర్పాటు చేసుకుంటున్నారని, స్థానిక వ్యాపారులైన మన వాళ్ళ కార్పోరేట్ యాజమాన్యాల పోటీకి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, తరతరాలుగా చేస్తున్న వ్యాపార సంస్థలు మూసివేసే పరిస్థితి వస్తుందని వ్యాపారులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మనమంతా ఏకం కాకపోతే రాబోయే 4,5 సంవత్సరాల్లో మన వ్యాపార సంస్థలను మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, ఈ కార్పోరేట్ దూకుడులు బ్రిటిషర్స్ పరిపాలించే విధంగా ఉందని, దీనికి ప్రభుత్వం కూడా స్థానికంగా ఉండి తరతరాలుగా వస్తున్న వ్యాపారస్తులను రక్షించేలా ఏర్పాట్లు తీసుకోవాలని కోరుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ములకలపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త): పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసిన సంఘటన ఆదివారం ములకలపల్లి శివారులో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ములకలపల్లి శివారులో అటవీప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడిచేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.13,320 నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పేకాట ఆడుతున్న వారిపై కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి : గద్దల

పాల్వంచ, ఆగస్టు 20 - (ప్రభాతవార్త): గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులు అరికట్టాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సర్పంచ్ గద్దల రమేష్ డిమాండ్ చేశారు. వర్షాకాలం సీజన్ కావడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్న సమయంలో సీజనల్ వ్యాధులైన మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ వైరల్ ఫీవర్ లాంటి సీజనల్ వ్యాదుల బారిన పడకముందే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## పాతపాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో శ్రావణమాస బోనాలు

**- పల్లకి మోసిన ఎమ్మెల్యే వనమా**

పాల్వంచ, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):



పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీమైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాస బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. శ్రావనహసాపు మొదటి ఆదివారం దేవాలయంలో జాతర నిర్వహించారు. ఆనవాయితీగా తెల్లవారు జాము నుంచే పూజారులు సుమన్‌శాస్త్రీ, పవన్ శాస్త్రీల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారిని పాత పాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ముత్యాల కోటేశ్వరరావు, కొత్వాల సత్యనారాయణ, మంతపురి రాజుగౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి

పాల్వంచ, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):



పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన జయంతి సందర్భంగా అందరికీ స్వీట్లు పంచారు. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. చారీ, చాంద్‌పాషా, జలీల్, బద్ది కిషోర్, వీరయ్య చౌదరి, శెట్టిపల్లి వెంకట్, కుర్సం రమేష్, బత్తుల వెంకటేశ్వరరావు, లోగాని మురళి, వానపాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

కరకగూడెం,(ప్రభాత వార్త): మండల పరిధిలోని కన్నాగూడెంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిమించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ రేగా కాళిక,కన్నాయిగూడెం సర్పంచ్ భూక్యా భాగ్యలక్ష్మి,అధికారులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త):



ఐటీ రంగాన్ని, కంప్యూటర్ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన యోధుడు రాజీవ్‌గాంధీ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. టెలికమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలో తీసుకెళ్లిన దార్శనీకుడు రాజీవ్‌గాంధీ, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మారునపలు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నోసంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ సమసమాజ స్థాపన కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనక్ ప్రసాద్, రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల, సకినాల వెంకటేశ్వరరావు, కొపునపల రమేష్, బద్ది కిషోర్, జలీల్, త్యాగరాజన్, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, కాలం నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 10న జరిగే బీసీ గర్జనను జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - (ప్రభాతవార్త): వచ్చేనెల 10వతేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం లేపాక్షి హోటల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల హక్కుల సాధనకై అలుపెరుగని ఉద్యమాలు చేస్తున్న బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యకు తామంతా మద్దతు ఇస్తామని అన్నారు. బీసీ హక్కుల కోసం గత కొన్నేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల్లో హామీలు ఇస్తూ గద్దెనెక్కిన పార్టీలు మొండిచెయ్యి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొదుమూరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండి రాజుగౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు తూముల శ్రీనివాస్, భూపతి శ్రీనివాసరావు, కురిమెళ్ళ శంకర్‌లు పాల్గొన్నారు.






# దేశ ప్రజల కోసం అనునిత్యం శ్రమించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :

దేశాన్ని ప్రగతి బాటలో నడిపించి, దేశ ప్రజల కోసం అనునిత్యం శ్రమించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని భద్రాచలం శాసనసభ్యులు మరియు టీపీసీ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య ఉద్ఘాటించారు. భారతరత్న, భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి పురస్కరించుకుని, స్థానిక కూనవరం రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు పొట్ల నాగేశ్వరరావు కూడా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని, ప్రపంచ దేశాలలో పోటీ పడే విధంగా అనేక విప్లవాత్మక రంగాలలో పునాదులు వేసిన దివంగత నేత మాజీ భారత ప్రధాని రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, అడవాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, చెంచు సుబ్బారావు, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిర్యాల సుధీర్, ఎడారి ప్రదీప్, రాంప్రసాద్, రాసమళ్ళ రాము, మైనార్టీ సెల్ నాయకులు ఎం.డీ.ఆరిఫ్, బాబాజీ, తోకల ప్రసాద్, కారుమంచి సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, కుమారి, సోంపాకనీరజ, పుట్ట జానకిరాణి, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహించే నిత్యాన్నదాన్నదాన పథకానికి రంగారెడ్డి జిల్లా గోపాన్‌పల్లికు చెందిన సువర్ణ రమేశ్వర్ రూ.1లక్ష విరాళాన్ని అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## ఐఐటీ సీటు సాధించిన కొర్సా లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని కాటాయిగూడెం గ్రామానికి చెందిన కొర్సా లక్ష్మి అనే ఆదివాసీ విద్యార్థిని ఇటీవల పాట్నాలోని ఐఐటీ సీటును సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీ చదువుల నిమిత్తం పలువురు దాతలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కాగా .. ఆదివారం ఏటీఏ, ఏఎస్పీ, ఏవీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థిని లక్ష్మీ కుటుంబసభ్యులకు కొర్సా వెంకటేశ్వరరావు (సివిల్ ఇంజనీర్ చేతులమీదుగా రూ.33వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కొర్సా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. ఏజెన్సీలో ఉండి విద్యపై మక్కువతో రాణించిన కొర్సా లక్ష్మిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో వివిధ రంగాలలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొర్సా లక్ష్మీ తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు, ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, ఏటీఏ సీనియర్ నాయకుడు కారం గాంధీ, నూపా నాగేశ్వరరావు, తెల్లం నర్సింహారావు, నూపా సీతయ్య, వాసం ఆదినారాయణ, వట్టం శ్రీనివాసరావు, రేసు వెంకటేశ్వర్లు, సోయం కృష్ణ, రేసు ఆదినారాయణ, సొందె మల్లుదొర, కుర్సం రవి, తుర్రం ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడికి పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయణమూర్తిని డిప్యూటీ డైరెక్టర్ కొర్సా వెంకటేశ్వరరావు, పలువురు ఆదివాసీ సంఘ నాయకులు ఆదివారం సీతారాంపురం గ్రామంలో ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని సీతారాంపురం గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న అన్నెం సత్యనారాయణమూర్తిని కొర్సా వెంకటేశ్వరరావు పరామర్శించి త్వరగా కోలుకోవాలని, పార్టీకి ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, డివిజన్ అధ్యక్షులు మల్లుదొర, జిల్లా అధ్యక్షులు తెల్లం నర్సింహారావు, ఏవీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూపా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన వైట్‌నాగారం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వయో వృద్ధులు,దివ్యాంగులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటి వద్దనే వైద్యచికిత్సలు నిర్వహించాలనే సంకల్పంతో ఈ వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ తెలంగాణ ప్రభుత్వ వయో వృద్ధుల వికలాంగుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జిల్లా వైద్యశాఖాధికారి డా.జే.వీ.ఎల్.శిరీష నిర్దేశంలో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 90 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 20 మందికి రక్తపూతలు సేకరించి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వై.భాను ప్రసాద్, ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, రెడ్‌క్రాస్ సభ్యులు వీ.కామేశ్వరరావు, జీ.రాజారెడ్డి, వై.సూర్యనారాయణ, దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ సోడి కొండయ్య, ఆశావర్కర్లు, గ్రామస్తులు, మారుతీ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెంలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆధునిక భారతానికి పునాదులు వేసి, అనగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం పనిచేసిన మహానాయకుడు రాజీవ్‌గాంధీ అని ఆయన కొనియాడారు. ఆ పార్టీ నాయకులు ఎస్.అప్పలరెడ్డి, అన్నె సత్యనారాయణ మూర్తి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కనుబుద్ధి దేవా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి చంటి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుమ్మడి శ్రీను, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నుండి పోటీకి సిద్ధం

**-బీఆర్ఎస్ పార్టీలో అభ్యర్థిగా రేసులో ఉంటా**

**-కొర్సా వెంకటేశ్వరరావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

వచేన ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీకి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తనకు టిక్కెట్ కేటాయిస్తే బరిలో దిగుతానని సివిల్ ఇంజనీర్ మరియు డిప్యూటీ డైరెక్టర్ కొర్సా వెంకటేశ్వరరావు తెలిపారు. దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డిలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా కేవీ ఫౌండేషన్‌ను స్థాపించి భద్రాచలం డివిజన్‌లోని పలు సంఘ సేవా కార్యక్రమాల్లో చురుకుగా



పాల్గొంటూ అందరికి సుపరిచితుడైన కొర్సా వెంకటేశ్వరరావు ఆదివారం దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో పర్యటించారు. భద్రాచలంలోని పలు గిరిజన సంఘాలతో సమావేశమై ఆయన మాట్లాడుతూ .. తనకు బీఆర్ఎస్ పార్టీ పెద్దల ఆశీర్వాదం ఉందని, బీఆర్ఎస్ పార్టీలో తనకు టిక్కెట్ కేటాయిస్తే వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో పోటీ చేసి గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తనకు నియోజకవర్గంలో అన్ని మండలాలలోని ప్రజలతో ముఖాముఖి పరిచయాలు ఉన్నాయని, సత్సంబంధాలు ఉన్నాయని, కుల మతాలకు అతీతంగా పనిచేసి గిరిజన, గిరిజనేతరుల సమస్యలకు పరిష్కారం చూపుతానని ఆయన తెలిపారు. గత 23 సంవత్సరాల నుండి ఆదివాసీ ఉద్యమాల్లో పనిచేసిన అనుభవం ఉందని, విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేశానని, అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయ, సహకారాలు అందించానని ఆరోగ్యం బాగోలేని పేదలకు అనేక సహాయక సహకారాలు అందించానని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే తనకు ఆదివాసీ సంఘాలు ఆదివాసీ ఉద్యోగులు, సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సోయం కామరాజు, ప్రధాన కార్యదర్శి నూపా నాగేశ్వరరావు, తెల్లం నర్సింహారావు, నూపా సీతయ్య, సొందె మల్లుదొర, కుర్సం రవి, రేసు ఆదినారాయణ, కొర్సా రామచంద్రయ్య, అచ్యుతాపురం సర్పంచ్ సోయం కృష్ణవేణి, బూటారి నాగమణి, కల్లూరి ఉమ, నూపా రవీంద్ర, నూపా చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ ధరఖాస్తులపై సర్వేపై సమీక్షనిర్వహించిన మున్సిపల్ కమీషనర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నగర పాలక సంస్థలో ఆదివారం గృహలక్ష్మి దరఖాస్తులు సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్‌ల నందు గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి దరఖాస్తులను మున్సిపల్ కమీషనర్ పరిశీలించడం జరిగింది. వచ్చినటువంటి దరఖాస్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి ఆన్లైన్ చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు.




# వైభవోపేతంగా బోనాల వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న 36వ డివిజన్ కార్పొరేటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గాంధీ చౌక్ ఉమెన్స్ కాలేజీ వెనుక రజక వీధిలో నిజ శ్రావణమాసం తొలి ఆదివారం సందర్భంగా ఏర్పాటు చేసిన బోనాల వేడుకల్లో ముఖ్యఅతిథులుగా 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోమన్‌రావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వర రావులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం రజకలు మేళతాళాలతో ఊరేగించుకుంటూ చర్చ్ కాంపౌండ్ నందు గల ముత్యాలమ్మ గుడిలో ఉన్న అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి బోనాలు జాతరను ప్రారంభించడంలో ఎంతో సంతోషం కలిగించిందని, ఖమ్మం పట్టణ ప్రజలందరూ ముత్యాలమ్మ తల్లి దీవెనలతో రజకుల దీవెనలతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల తిరుమలరావు, 36వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, సెక్రటరీ సట్టు మురళి, మామిడాల వెంకటేశ్వర్లు, సట్టు మధు, నేరెళ్ళ ఉపేందర్, బాతరాజు చంద్రయ్య, బాతరాజు కనకయ్య, గంధం కోటేశ్వరరావు, గరిడేపల్లి రాజేష్, మామిడాల శ్రీనివాస్, తాళ్లూరి సత్యనారాయణ, దుగ్గి వీరేష్, కుమ్మరి కుంట్ల వంశీ, అక్కినపల్లి శ్రీకాంత్, గంగి సర్పి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత దేశ రక్షణలో ముందుకు సాగాలి

### జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అధ్యక్షతన జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్ కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల దృష్ట్యా యూత్ కాంగ్రెస్ అంతర్గత అంశాలు, పార్టీ ఆదేశం మేరకు చేపట్టిన యూత్ జోడో బూత్ జోడో డోర్ టూ డోర్ క్యాంపెనింగ్, సోషల్ మీడియా ద్వారా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానంపై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మయూరి సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ.. భారత దేశ ప్రధానిగా అతి చిన్న వయసులోనే బాధ్యతలు చేపట్టి, ఈ దేశం అనేక సంస్కరణలు చేపట్టి, దేశ అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచిన రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరి హృదయ్‌కిరణ్, పమ్మి అశోక్, రాజీవ్ గాంధీ, మసకట్ల రాధాకృష్ణ, బానోత్ రాజేష్, మారుతి కోటి, భూక్యా రవి, భూక్యా అనిల్ లాల్, భూక్యా బద్రు నాయక్, వినుకొండ రాంబాబు, మహమ్మద్ ఫక్రుద్దీన్, నితీష్ రానా, జి.ఉదయ్‌కుమార్, సైదాన్ రావు, గంగరాజు, దారెల్లి రాకేష్, జేవి రత్నం బాబు, బానోత్ నరసింహ, పి.జాన్‌పాషా, ఎం.సీతారాములు, ఏ.దుర్గాప్రసాద్, టి.గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐజెయులో భారీ చేరికలు

### ఖదీర్, సాగర్, కెవి.అంజయ్య సహా పలువురి చేరిక

### జర్నలిస్టుల సంక్షేమం హక్కుల సాధనే లక్ష్యం: విరహత్ అలీ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు వివిధ సంఘాల నుంచి టీయూడబ్ల్యూజే(ఐజేయూ)లో చేరారు. హైదరాబాద్‌లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు ఐజేయులో చేరగా వారందరినీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర నాయకులు సాదరంగా ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా టీయుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె.విరహత్ అలీ స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాలు పై బడిన ఉద్యమ చరిత్ర కలిగిన ఐజేయు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేసిందని, చేస్తుందని అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ జర్నలిస్టు సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో వివిధ మీడియ ప్రతినిధులు టీయుడబ్ల్యూజే(ఐజేయు)లో చేరారు. విరహత్ అలీ, కె.సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ సమక్షంలో వీరంతా యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించారు. అందరం ఐక్యంగా ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు)లో చేరిన వారిలో వీ6 ప్రతినిధి ఎండి.ఖదీర్, దిశ బ్యూర్యో ఛీఫ్ దువ్వా సాగర్, ఏపీ24 ప్రతినిధి నాగేంద్రరెడ్డి, కొమ్మెర వెంకటేశ్వర్లు, విజయం సంపాదకులు పెంద్ర అంజయ్య, జి తెలుగు బ్యూరో కొత్త యాకేష్, భారత్ టుడే ప్రతినిధి సంతోష్, సీనియర్ రిపోర్టర్ రాంచంద్రమూర్తి తదితరులు సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు రవీంద్రశేషు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్‌రావు, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నాయకులు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పది

### ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ సభ్యులు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షులు గుండెపోగు నరేష్ అన్నారు. నగరంలో బల్లెపల్లిలో గల మధర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వికలాంగులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఎదుటి వారికి సాయ పడే గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఇంక మున్ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్‌లు వంకాయల నవీన్, మాణిక్యాల మోహన్‌రావు, సీనియర్ ల్యాబ్ టెక్నిషియన్ విజయకుమార్, నారాయణ రావు, ఇమ్రాన్, కల్యాణ్, యాళ్ళబోయిన నవీన్, చుంచు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పువ్వాడ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 23వ డివిజన్‌లో ఆటో డ్రైవర్ షేక్ బాబా(42) గుండెపోటుతో మృతిచెందిన నేపథ్యంలో వారి భౌతికకాయానికి ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వారి కుటుంబానికి పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థికక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్ని విధాలుగా అండగా ఉంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మక్బూల్, నాయకులు మందడపు మనోహర్, ఇలియాజ్, షకీన, సిద్దాసాహెబ్, సైదులు, కోటి, ముజాయిద్, హాజీ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల మైనార్టీ విద్యార్థులకు అవార్డులు



పాల్వంచ, ఆగస్టు 20 - ప్రభాతవార్త:

గురుకుల మైనార్టీ కొత్తగూడెం గర్ల్స్ 1 కళాశాల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీలో అద్భుతమైన మార్కులు సాధించి మాస్టర్ మైండ్ ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపీసీలో హసీనా కౌసర్, నెహరాన్, జయశ్రీ, బైపీసీలో ఫరహ, కే.కావ్యలు అవార్డులు అందుకున్నారు. అకడమిక్ కో ఆరినడనేటర్ అఫ్రోజ్ తమ విద్యార్థులకు ఈ అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారి ఎదుగుదల పట్ల విశేష కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిపాషా పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలకు జెండా ఉంది కాని 'ఎజెండా' లేదు: ఎమ్మెల్యే



**నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు జెండాలు ఉన్నాయే తప్పా కార్యక్రమాలు నిర్వహించడానికి ఎజెండా లేదని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ నుంచి ఇటీవల బహిష్కరణకు గురైన రాణా ప్రతాప్‌రెడ్డి తన అనుచరులతో తిరిగి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా అభివృద్ధి చేశానన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నియోజకవర్గ ప్రజలు నేరుగా తనను అడుగవచ్చన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి పథకాలు అమలు అవుతున్నాయో ఇతర పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు కూడా అన్ని పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎటువంటి సమస్య వచ్చినా రాజకీయాలను పక్కనపెట్టి సహాయం చేయడానికి 24గంటలు అందుబాటులో ఉంటానన్నారు. నర్సంపేటలో ప్రతిపక్షాలకు చోటు లేదని కేసిఆర్ కేటిఆర్ నాయకత్వంలో పార్టీలకతీతంగా అన్ని రంగాలలో సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రతిపక్షాలకు జెండా ఉంది కాని ఎజెండా లేదన్నారు. రాజకీయాల కోసం ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. రాభోయే ఎన్నికల్లో యువత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 80 శాతం పూర్తి చేశానని గతంలో పోటీ చేసి గెలిచిన నాయకులు చేయలేని పనులను నేను ఒకేసారి ఎన్నికై చేశానన్నారు. 20 ఏండ్లుగా రాజకీయం చేసిన నాయకులు ఏ హామీలతో ప్రజల ముందుకు వస్తారని ప్రశ్నించారు. రాభోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో లక్ష మెజారిటీతో గెలుస్తానని అన్నారు. ఈ సందర్భంగా 2500 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, రైతు సమన్వయ సమితి రాష్ట్ర సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, గుంటి కిషన్, ప్రకాష్‌రావు, నామాల సత్యనారాయణ, ఊడ్గుల ప్రవీణ్, దార్ల రమాదేవి, గోనె యువరాజు, డా. లెక్కల విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి పోలీస్ ప్రజా దివాస్ రద్దు..

**జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
నేడు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం అనివార్య కారణాలతో రద్దు చేస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఫిర్యాదుదారులు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు జిల్లా కార్యాలయంకు రావద్దని ఎస్పీ కరుణాకర్ తెలిపారు.

## ములుగులో ఘనంగా జగదీశన్న జయంతి వేడుకలు

**జగదీశన్న ఆశయ సాధనకు కృషిచేద్దాం**

**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్**





**ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
ములుగు మాజీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ దివంగత కుసుమ జగదీశన్న 47 వ జయంతి వేడుకలు ములుగు జడ్పీ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లంపల్లి లో జగదీశన్న నివాసం వద్ద ఏర్పాటు మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి జగదీశన్న జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే కుసుమ జగదీశన్న సమాధి వద్ద పూలమాల వేసి పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఆ తరువాత ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పార్టీ నాయకులు కార్యకర్తలు జగదీశన్న కుటుంబ సభ్యులతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ఉద్యమ కాలం నుండి కేసిఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర సాధనలో అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి జగదీశన్న అని, ఆయన మరణం మనందరికి బాధాకరం అని ఆవేదన చెందారు.

ఉద్యమ కెరటం జగదీశన్న సేవలను గుర్తించిన సిఎం కెసిఆర్ ఆయనను ములుగు జడ్పీ చైర్మన్ గా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించారని ఆయన తెలిపారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ శీలం మధు, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, వైస్ ఎంపీపీ ఊర విజయ లక్ష్మి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, ములుగు పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, సర్పంచులు దాసరి రమేష్, మోరె రాజయ్య, మధ్యవేని రాములు, వెంకటస్వామి, లతానర్సింగరావు, రాజయ్య, ముడతనపల్లి మోహన్, ఆదిరెడ్డి, కూరేళ్ల రామాచారి, అంతటి రాము, నర్రా భద్రయ్య, డా. అమర్ సింగ్, కవ్వంపల్లి బాబు, గ్రామశాఖ అధ్యక్షులు చిట్టిబాబు, శ్రీను, గణపతి, నాజర్, ఖాసిం, కార్తిక్, లింగమూర్తి, నగేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతపూర్‌లో అసైన్డ్ భూములు నీ పేరుమీదాకు ఎలా..

**కూతురు నిజాయితి మెచ్చుకున్నవు సరే మళ్ళీ ఎందుకు కేసు పెట్టినవు**

**జనగామ ప్రజలకు నేటికి కనీస వసతులు లేవు..**

**ఈసారి బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపుతారు..**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**ప్రభాతవార్త, జనగామ ప్రతినిధి, ఆగస్టు 20:**
హన్మంతపూర్‌లో 70శాతం అసైన్డ్ భూములు రాత్రికి రాత్రే నిపేరుమీదాకు ఎలా రిజిస్ట్రేషన్ అయ్యాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. భూ ఆక్రమణాలు తప్ప ప్రజలకు ముత్తిరెడ్డితో జరిగిన మేలు ఏమిలేదని, నర్మెట్ట మండలం హన్మంతపూర్ గ్రామంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి 70శాతంకు పైగా అసైన్డ్‌కు చెందిన భూములను రిజిస్టేషన్ చేసుకొవడం, చేర్యాల మునీపాలిటిలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తనబిడ్డకు తెలియకుండా చెరువుకట్ట వద్ద ఉన్నా భూమి రిజిస్టేషన్ చేయగా ఆభూమిని ముత్తిరెడ్డి కూతురు తుల్జాభవాని స్థానిక ప్రజలకు అప్పగించడం జరిగిందని ఇటువంటి భూఅక్రమణ ఎమ్మెల్యే జనగామ ప్రజలకు అవసరం లేదని ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని వాపోయారు. అలాగే చేర్యాలలో భూమిని మున్సిపల్‌కు అప్పగించిన బిడ్డను మెచ్చుకున్న ముడురోజులకే బిడ్డపై కోర్టులో కేసు ఎందుకు వేశావని అంటూ ముత్తిరెడ్డిని ప్రశ్నించారు. జనగామలో ప్రజలకు సరైన రోడ్లు, వసతులు లేవని ప్రజలు రెండు సార్లు గెలిపించి విసిగిపోయాని అన్నారు. ఇకరాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుందని, జనగామ నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నరని కొమ్మూరి అన్నారు. అలాగే ప్రజలకు ఇకతను ప్రజా నాయకుడిగా 24గంటల పాటు అందుబాటులో ఉండటం జరుగుతుందని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అశీర్వాదించాలని కొరారు. తనకు ఉన్నతమైన పదవిని అందించిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వనికి, జిల్లా నేతలకు కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సీపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సుధాకర్‌గౌడ్, నర్సింగరావు, జిల్లా నాయకులు సిద్ధారెడ్డి, ఉడత రవి, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్ యాదవ్, ధర్మ గోవర్ధన్ రెడ్డి, కమలాకర్, వెంకటేష్, విజయలక్ష్మీ, అండాలు, సక్కుబాయ్, ప్రకాష్, కళ్యాణ్ ఉన్నారు.



## శిథిలమైన కల్వర్టును పట్టించుకోండి



**గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త**
వాగు వరదకు మట్టికొట్టుకుపోయి శిథిలమైన కల్వర్టు రోడ్డును మరమ్మతులు చేయించకుండా అలాగే వదిలేసిన పరిస్థితి మండలంలోని చకృతండా-బొల్లెపెల్లి గ్రామాల మధ్య నెలకొని ఉంది. ఫలితంగా ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాల రాకరపోకలకు ఇది ఇబ్బందికరంగా మారింది. కల్వర్టు కొట్టుకుపోయి ఇబ్బందిగా మారిన విషయం అధికారులకు తెలిసి కూడా దానికి పునరుద్దరణ పనుల దిశగా ధృష్టి సారించకపోవడం విచారకరమని ప్రజలు వాపోతున్నారు. గూడూరు మండలంలోని బొల్లెపెల్లి-చకృతండా రహదారిపై ఉన్న పాకాల వాగు వద్ద నాలుగేళ్ల క్రితం వంతెన నిర్మించారు. బొల్లెపెల్లి మార్గంలో వంతెనకు ఇవతల పక్క వరద నీటి ప్రవాహంతంతో తొలుత రోడ్డు కొట్టుకుపోయిన క్రమంలో అక్కడ ఒక కల్వర్టు నిర్మించారు. కాగా ఇటీవల కురిసిన ఎడతెరెపిలేని భారీ వర్షాలకు పాకాల వాగు ఉధృతి బాగా పెరిగి వంతెనలపై నుండి కూడా పొంగి ప్రవహించిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఇక్కడ కూడా వాగు వరద నీటి ధాటికి కల్వర్టు వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. కల్వర్టు భాగంలో కూడా రోడ్డు శిథిలంగా మారింది. దీంతో కల్వర్టు భాగం గోతుల మయంగా మారగా దాని ముందు రోడ్డుపై గొయ్యి ఏర్పడింది. దీని వల్ల ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. కాగా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిపై ధృష్టి సారించకపోవడం వల్ల నెల రోజులుగా ఈ సమస్య అలాగే ఉండిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు వద్ద కొట్టుకుపోయిన రోడ్డు పునరుద్దరణ పనులకు చర్యలు చేపట్టాలని ఆ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# దేశానికే అన్నం పెట్టే ప్రాంతంగా ఉమ్మడి నల్లగొండ

## నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి

సూర్యాపేట,ఆగస్టు 20,ప్రభాతవార్త ;

మంత్రి జగదీష్ రెడ్డిముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనీ రాష్ట్ర ప్రభుత్వం 60 ఏండ్లలో చెయ్యాల్సిన అభివృద్ధి ని కేవలం ఆరు ఏండ్లలోనే చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు.2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలుపుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అందుకు ఆయనకు సూర్యపేట జిల్లా ఋణపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సూర్యపేటను జిల్లాగా ఏర్పాటు చేయడమే కాకుండా అద్భుతమైన భవనాలు నిర్మించి పాలనను ప్రజలకు పాలనను చేరువ చేసిన ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రిదే నన్నారు.ఆదివారం సూర్యపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్న ప్రగతి నివేదన సభలో మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు.కాకతీయుల కాలం నుండి నిజాంపాలన చివరి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండేదని,కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో కలపడంతో సమైక్య పాలనలో 600 ఏండ్లు వెనక్కి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.వారు చేసిన పాపాలతో అన్నం పెట్టే రైతు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. వారి నిర్వాకం తోటే భూగర్భ జలాలుఅడుగంటడంతో బయటకు వచ్చిన ఫ్లోరిన్ భూతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లక్షలాది మందిని కబళించిందని ఆయన ఆరోపించారు.అంతే గాకుండా చేనేత కార్మికులు ఆకలి చావులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే తట్టుకోలేక ఉద్యమ కాలంలోనే జోలె పట్టి వసూలు చేసిన మొత్తలతో నేతన్నలను ఆదుకున్న మహానేత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. సూర్యపేట,తుంగతుర్తి,హుజుర్నగర్, మునుగోడు వంటి ప్రాంతాలలో జరిగిన రాజకీయ ఘర్షణలతో రక్తసిక్తం అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇప్పుడు యావత్ భారత దేశానికే అన్నం పెట్టే ప్రాంతంగా



ఎదిగిందన్నారు.అందుకు స్వరాష్ట్రంలో సూపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలే కారణమన్నారు.సూర్యపేట ప్రాంతం ఐదు దశాబ్దాలుగా పోచంపాడు జలాల కోసం నిరీక్షించి ఆశలు వదులు కున్నారన్నారు.దివంగత కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహా రెడ్డి పోరాడి పోరాడి నిస్సహాయులు అయ్యారన్నారు.అటువంటి తరుణంలో ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన మూడేండ్లలో ప్రపంచమే ఆశ్చర్యం చెందేలా కాళేశ్వరం పూర్తి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యపేటను సస్యశ్యామలం చేశారన్నారు.కాళేశ్వరం జలాలతో మొట్ట మొదట లబ్దిపొందింది సూర్యపేట జిల్లాయో నన్నారు.ఆ జలాలు పారుతున్నందునే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉన్న సూర్యపేట జిల్లా వరుసగా నాలుగేళ్ళ నుండి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేసే స్థాయికి చేరిందన్నారు.రైతాంగానికి ఆత్మవిశ్వాసం కలిపించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మించిన నేత మరొకరు ఉండరన్నారు.దశాబ్దాల తరబడి సమైక్య పాలనలో సూర్యపేట పట్టణ ప్రజలు తాగుతున్న మూసి మురికి నీటినుండి విముక్తి చేసి మిషన్ భగీరథతో సురక్షితమైన త్రాగునీరు అందుతుంది అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ మహిమనే నన్నారు.ఒక ప్రాంతం డ్రైనేజీ నీరు మరో ప్రాంతానికి త్రాగు నీరు ఎలా అవుతుందంటూ సనైక్య పాలనలో జలసాధన ఉద్యమ కారుదు దుశ్చర్ల సత్యనారాయణ నెత్తి నోరు పెట్టి మొత్తుకున్న ఉదంతాన్ని ఆయన యాది చేశారు.అటువంటి మూసి మురికిని మూడేండ్లలో వదిలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రజలపై తనకున్న అవిభాజ్యమైన ప్రేమను చాటుకున్నారన్నారు.తెలంగాణా ఉద్యమ సమయంలో తెలంగాణా వస్తుందా అంటూ నొసలు చిట్లించిన వారే ఇప్పుడు నోర్లు వేళ్ళ బెడుతున్నారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదాలతోటే ఈ రోజు సూర్యపేట జిల్లా ప్రజలు ఇంతటి అభివృద్ధి ఫలాలు అందుకుంటున్నారన్నారు. జిల్లా గా సూర్యపేట ను ఏర్పాటు చేయడమే కాకుండా జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి సామాన్యుడికి అధునాతన వైద్యం అందుబాటులో ఉండేలా చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ యో నన్నారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్,సమీకృత ప్రభుత్వా కార్యాలయాల భవన సముదాయాలు,పోలీస్ కార్యాలయ భవనాలు నిర్మాణాలతో సూర్యపేట నాడు ఎట్లా ఉండే నేడు ఎట్లా మారింది అందుకు అధినేత అందించిన తోడ్పాటు కారణమన్నారు.సూర్యపేట పట్టణంలో మురికి కుపాలుగా మారిన రహదారులను కొత్తగా నిర్మించి రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా రెండు మినీ ట్యాన్క్ బండలను నిర్మించడంతో పాటు సద్దుల చేరువులో బోటింగ్ తో పట్టణ ప్రజలకు ఆహ్లాదం అందుతుంది అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సహకారంతోటే అని ఆయన స్పష్టం చేశారు. అంతే గాకుండా హిందు,ముస్లిం,క్రైస్తవ లకై నిర్మించిన స్మశాన వాటికలు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సహకారంతోటే అన్నారు.దానికి తోడు జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిన సూర్యపేట పట్టణ సుందరీకరణ తో పాటు పట్టణంలోనీ 14 పార్కుల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనీ తెలంగాణా రాష్ట్రంలో నే నన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

మహబూబాబాద్, ఆగస్టు20, ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఐటి రంగం, టెలిఫోన్‌రంగం మరెన్నో రంగాలను తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. దేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం వారిదని అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని ప్రపంచ దేశాలే భారతదేశంవైపు తొంగిచూశాయని కొనియాడారు. అతని హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు రాజీవ్‌గాంధి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బీదల పార్టీ అని బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని అన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని



ఏలా రక్షిస్తున్నారో అదేవిధంగా భారతదేశ ప్రజలను సైనికుడిలా రక్షించి పేద ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వారి సేవలను మరోక్కసారి స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన ఆ కుటుంబానికి రాబోయే ఎన్నికల్లో మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, కోడి నాగలక్ష్మి, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు బెల్లంకొండ శ్రీనివాస్, దల్‌సింగ్, మహ్మద్ ఖలీల్, దిలీప్, సాయితేజ, భాస్కర్, వెంకన్న, ఇంద్రారెడ్డి, లింగస్వామి, రామచంద్రు, సుదర్శనచారి, పాపయ్యచారి, అశోక్, శంకర్‌నాయక్, భూక్య సునిల్, గురువయ్య, జమీల్, రమేష్‌నాయక్, సురేష్‌నాయక్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు నూతన కాంగ్రెస్ గ్రామకమిటీ ఎన్నిక

కురవి, ఆగస్టు20, ప్రభాతవార్త

మండలంలోని రాజోలు గ్రామంలో భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన జెండా గద్దెపై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా బందెల సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోలిశెట్టి రాములు, ప్రధాన కార్యదర్శిగా కొక్కు దయాకర్, కార్యదర్శులుగా పాశం రాంరెడ్డి, గందు కృష్ణ, కోశాధికారిగా గుంటుక అశోక్, కార్యవర్గ సభ్యులను, గ్రామ అనుబంధ సంఘాల నాయకులను ఎన్నుకున్నారు.




## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సెంట్రల్ టీం తనిఖీ



ఇల్లెందు రూరల్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:

మండలంలోని సోంపేట గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా సెంట్రల్ టీం సొంపేట పంచాయతీని సందర్శించారు. పంచాయతీలోని 15 ఏళ్ల ఇంకుడు గుంటలు, మరుగుదొడ్లు, కమ్యూనిటీ ఇంకుడు గుంటలు, సీగ్రేషన్ షెడ్లు తనిఖీ చేశారు. సర్పంచ్ శంకర్ స్వయంగా టీంతో కలిసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు వాటిపై అధికారులకు విన్నవించుకోవడం జరిగింది. సెంట్రల్ టీం అధికారులు తనిఖీ చేయగా అన్ని సక్రమంగానే ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం అధికారి సింగం పరశురాం, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, ఏపీవో శంకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈవీఎంల యంత్రాలతో ఓటర్లకు అవగాహన సదస్సు



ఇల్లెందు రూరల్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని గ్రామాల్లో ఈవీఎం యంత్రాలతో ఓటర్‌కు ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలా అనే సదస్సును ఎన్నికల కమీషన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంచార వాహనాన్ని ఏర్పాటు చేసి పలు గ్రామాలు ఓటర్లకు ఓటుహక్కు ఈ విధంగా వినియోగించుకోవాలో అవగాహన చేసుకోవాలని ఈవీఎంలకు యంత్రాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు కోసం ఒక వాహనాన్ని కల్పించడం జరిగింది. ఈ అవగాహన నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది. కొమ్ముగూడెం, మామిడిగుండాల, రొంపేడు గ్రామ పంచాయతీల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు పీసీ రవి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రెడ్యా జన్మదిన వేడుకలు



కురవి, ఆగస్టు20, ప్రభాతవార్త

నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఎమ్మెల్యేపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ఆలయ మాజీ ధర్మకర్తలు మేక నాగిరెడ్డి, వెంకటనారాయణ, బజ్జూరి పిచ్చిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, దడిగల రవి, కొండపల్లి శ్రీదేవి పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త*

రాజీవ్‌గాంధీ 79 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడువనమా గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరంకేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక సంక్షేమ పథకాలనుతీసుకువచ్చి పేద ప్రజల అభ్యున్నతి పాటుపడ్డారని గుర్తు చేశారు. అదే బాటలో ఆయన తనయుడు కూడా ముందుకుసాగుతున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వస్తుందని, పేద ప్రజల జీవితాలలో వెలుగులువస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, జమలయ్య, చల్లా రమేష్, రాంబాబు, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు ముచ్చర్లలో ముమ్మరంగా ఫాగింగ్



*కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఆదివారం రాత్రి ముమ్మరంగా దోమల నియంత్రణకు ఫాగింగ్ నిర్వహించారు. ఫాగింగ్ నిర్వహణను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రజలకు దోమలు పుట్టకుండా...కుట్టకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించి చైతన్య పరిచారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీరు నిల్వఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిద్రించే సమయంలో దుప్పటి కాని దోమ తెరలను గాని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### పిఆర్‌టియు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు

*కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని పిఆర్‌టియు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఉపాధ్యాయుల సమస్యలను సర్కార్ పరిష్కరించేది ఎప్పుడు అని ప్రశ్నించారు. అనేక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా అవస్థలు పడుతున్నారని అన్నారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని అన్నారు. 2016లో వేసవిలో మధ్యాహ్న భోజన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు ఇవ్వాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే ప్రభుత్వం ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘ మండల ప్రధాన కార్యదర్శిపి. రాములు, నాయకులు పొట్ల నాగేశ్వరావు, ఎం. మురళీధర్‌రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, శ్రీకాంత్, పాపారావు, వెంకటేశ్వర్లు, కెవి రమణ, మాలిక, జయ, వాణి, నాగలక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సేవాసదనంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుక



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకను మండల కాంగ్రెస్ నాయకులు జేష్ఠ సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మ సేవా సదనంలో కేక్ కట్ చేసి ఆశ్రమంలో గల వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చౌదరి మాట్లాడుతూ నవ యువతకు స్ఫూర్తి ప్రదాత, యువత అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేసిన కృషీవలుడు రాజీవ్ గాంధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రం, బత్తిన పార్థసారధి, దాసరి నాగేంద్రరావు, మొగిల రాంబాబు, పొట్టా రాజులు, వెంకటేష్, రామారావు, పోసి తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులమడలో గడప గడపకు బిఎస్పీ



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మొద్దులమడ గ్రామంలో గడప గడపకు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ప్రచార కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జి మడకం ప్రసాద్ ఆదివారం నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ ఇవిఎంలపై అవగాహన కల్పించారు. బహుజన రాజ్య స్థాపనకు మీవంతు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకం బాబూరావు, గొల్లమండల పెంటయ్య, కోటేశ్వరరావు, రాజు, మల్లేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ప్రభాకరాచార్యులు ఎంపిక

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*



విశ్వకర్మజయంతి సందర్భంగా విశ్వకర్మ సేవా ట్రస్టు వారు అందించే విశ్వకర్మ లెజెండరీ జాతీయ పురస్కారానికి అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ కవి, సినారె అవార్డుగ్రహీత, సాహిత్యరత్న సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఎంపికయ్యారు. సాహిత్యరంగంలో విశేష సేవలను అందిస్తూ విశ్వకర్మ జాతికి ఎనలేని గౌరవాన్ని ఆపాది స్తున్నందుకు గౌరవసూ చికంగా ఈ అవార్డును అందిస్తున్నామని సెప్టెంబరు 10వ తేదీ ఆదివారం విజయవాడలో జరుగు ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోవలసినదిగా సేవ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మాచవరం గౌరీ శంకరాచార్యులు, డాక్టర్ ఎస్ బాలబ్రహ్మాచారి ప్రభాకరాచార్యులుకు ఆహ్వానం పంపారు. ఇప్పటికే ఎన్నో జాతీయ అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్న ప్రభాకరాచార్యులకు మరో పురస్కారం లభించడం పట్ల పలువురు సాహితీ వేత్తలు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు హర్షం వ్యక్తం చేసారు.







## పంచాయతీరాజ్ రోడ్లను ప్రారంభించిన ఎంఎల్ఏ మెచ్చా



*దమ్మపేటరూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

: మండల కేంద్రంలో 3కోట్ల పంచాయితీరాజ్ సిసి రోడ్లను ఆదివారం శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. మండలంలోని 15 పంచాయితీలలో ఉదయం నుండి సాయంత్రం వరకు అభిమానుల మధ్య సందడిగా గడిపారు. అధికారులకు, ఎంఎల్ఏ కు పుష్పాలతో స్థానికులు స్వాగతం పలికారు. గణేష్‌పాడు పంచాయితీలోని గణపతి ఆలయంలో ఉదయం 9.30 నిమిషాలకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. రోడ్లన్ని డిజెలతో ,మామిడి తోరణాలతో అలంకరించడంతో పల్లెల్లోపండుగ వాతావరణం నెలకొంది. నాగారం, పట్వారిగూడెం, నాచారం, నాగుపల్లి, శ్రీరాంపురం, మొండివర్రె, గండుగులపల్లి, బాలరాజుగూడెం, మీదుగా జగ్గారం పంచాయితీలలో రోడ్లను ప్రారంభించారు. జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ యువనాయకుడు పైడి సాయికుమార్ లు కార్యకర్తలకు ఏర్పాటుచేసిన విందులో మధ్యాహ్నం పాల్గొన్నారు. అక్కడకు వచ్చిన గిరిజనులతో త్వరలోనే గృహలక్ష్మీ పథకం, పోడుపట్టాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్లపెంట, అంకంపాలెం, సుధాపల్లి, పట్వారిగూడెం, చిల్లగుంపు, జమేదారు బంజర, లింగాలపల్లి, కొమ్ముగూడెంలోని సిసిరోడ్లను ప్రారంభించారు. సిసిరోడ్లకు అంచనా విలువలను అధికారులు అందించడం వల్లనే పనులు పూర్తయి ,ప్రారంభానికి ఇంకా మిగిలి ఉన్న అన్ని సిసిరోడ్లను మళ్ళీ త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యంపిపి సోయం ప్రసాద్, దొడ్డాకుల రాజేశ్వరరావు, దారా యుగంధర్, అంకత మహేశ్వరరావు, కోటగిరి పుల్లయ్య బాబు, కొయ్యల అచ్యుతరావు, రాయల నాగేశ్వరరావు, బొజ్జా రమేష్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 40 ముస్లిం మైనార్టీ కుటుంబాలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన 40 ముస్లిం మైనార్టీ కుటుంబాలు టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడు బీర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు ఆయనను సపోర్టు చేస్తూ పార్టీలో చేరుతున్నారని బీర్రం అన్నారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరి వెంకన్న, ఉప్పల మురళి, మారుతి లలిత, లోకం సాంబశివరావు, ఉప్పల ప్రసాద్, చందా లక్ష్మీనారాయణ, హరిప్రసాద్, సింగలదేవి దుర్గారావు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు





వైరా,ఆగస్ట్20,ప్రభాతవార్త:

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్‌పై సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని వైరాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వైరా ఏసిపి రెహమాన్, వైరా సిఐ నునావత్ సాగర్‌కు, వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మదన్‌లాల్‌పై మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పబ్లిసిటీ చేసిన వారిపై చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, పెరుగు ప్రసాద్, వాకదాని శ్రీనివాస్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, బోస్, నల్లబోలు వెంకటరెడ్డి, వల్లెపు రాము, గుజ్జర్లపూడి దేవరాజు, అయినాల కనకరత్నం, నారపోగు కిరణ్, గోరింట్ల చంద్రం, మడుపల్లి క్రిష్ణ, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, ఏలూరి నర్సింహారావు, బత్తుల వెంకటేష్, తోటకూర వీరబాబు, నల్గొండ నాని, విలాసాగరం సురేందర్, ముదిగొండ పుల్లయ్య,యంద్రాతి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధి విగ్రహానికి నివాళులు

వైరా,ఆగస్ట్20,ప్రభాతవార్త:

స్వర్గీయ భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ముఖ్య అతిధిగా హాజరై వైరాలోని స్థానిక రింగు రోడ్డు నందు రాజీవ్‌గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కట్ల రంగారావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధి భారతదేశ ప్రధానమంత్రిగా తీసుకున్న సంస్కరణ దేశానికి నిదర్శనమని, ప్రపంచ దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం వెలుగుతుంది అంటే దానికి రాజీవ్‌గాంధి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల సంతోష్, ఎస్‌డి.అన్వర్, కట్ల శ్రీకాంత్, రేచర్ల పుల్లయ్య, వెంపటి రంగారావు, నంద్రు నాగరాజు, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు,



యామాల భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, గుడిమల్ల రత్తయ్య, యామాల పరమేశ్వరరావు, ఇండ్ల నాగరాజు, కోటా సాయికుమార్, ఇండ్ల నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణలకు అంకురార్పణ చేసిన మహనీయులు రాజీవ్ గాంధీ

కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:

అనేక సంస్కరణలకు గొప్ప విధానాలకు అంకురార్పణ చేసిన మహనీయులు స్వర్గీయ మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,కామేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్,రామకృష్ణాపురం గ్రామ యూత్ కాంగ్రెస్





అధ్యక్షులు గందు సాగర్ గౌడ్ అన్నారు. రాజీవ్‌గాంధీ 79వ, జయంతి కార్యక్రమంను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... రాజీవ్‌గాంధీ దేశానికి ఆదర్శవంతమైన నాయకుడు, ప్రపంచం గర్వించదగ్గ నేత అన్నారు. ప్రపంచ శాంతి కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మనిషన్నారు. దేశంలో ప్రధాన మంత్రిగా ఒక అద్భుతమైన పాలన అందించిన మహానేత అన్నారు. టెలికమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్ళిన దార్శనికుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్, ఉపసర్పంచ్‌లు బానోత్ బాబు, భూక్యా సునీతశ్రీరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా బాలు, దీవెల రంగయ్య, కొర్రా రాములు, చామంతుల విశ్వనాథం, నల్లమోతు వెంకటనర్సయ్య, వడాలోత్ మున్నానాయక్, లాల్యాతండా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరంసోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రి దేవాలయంలో సీఎస్ శాంతకుమారి పూజలు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త

పిల్లలమర్రి చారిత్రక దేవాలయంలో తెలంగాణ సీఎస్ శాంతకుమారి ప్రత్యేక పూజలు చేశారు. సీఎం పర్యటన నిమిత్తం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆమె ఆదివారం సూర్యాపేట పరిధిలోని దేవాలయాలను సందర్శించారు. ఎరకేశ్వరలాలయం, నామేశ్వరాలయం, త్రికూటాలయాలను సందర్శించి దేవాలయాల చరిత్రను తెలుసుకున్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ ప్రియాంక, శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ, అధికారులు ఉన్నారు.






## విశ్రాంతి ఉద్యోగులకు కంటి పరీక్షలు



వైరా,ఆగస్ట్20,ప్రభాతవార్త:

వైరా మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శరత్ మ్యాక్సి విజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టివి.కృష్ణయ్యసూరి, ట్రెజరర్ ఎన్.పెంటయ్య, జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణారావు, సుబ్బయ్య, సాయిబాబు, పురుషోత్తం, కంటి ఆసుపత్రి క్యాంపు కోఆర్డినేటర్ బి.విక్రమ్‌సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌యాదవ్‌కు డాక్టరేట్



వైరా,ఆగస్ట్20,ప్రభాతవార్త:

ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగంలో వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన గంగదేవుల నరసయ్య, ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు గంగదేవుల లోకేష్‌యాదవ్ డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని చరిత్ర విభాగంలో ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో కల్చర్ అండ్ టూరిజం ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై విస్తృతమైన పరిశోధన పూర్తిచేసి సమర్పించిన పరిశోధనా గ్రంధాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు చరిత్రలో పిహెచ్‌డి పట్టా ప్రధానం చేశారు.

## ఆర్థిక నేరాల కింద కెసిఆర్‌ను అరెస్టు చేయాలి



కోదాడ టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటున్న సీఎం కెసిఆర్ ఆర్థిక నేరగాడని, ఆర్థిక నేరాల కింద సీఎం కెసిఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి ఎంపి రవీంద్రనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నుండి హైద్రాబాద్ వెళ్తుండగా పోలీసులు తనను కోదాడలోనే అడ్డుకున్నారని బూట్ల సవ్వడి లేని తెలంగాణ ఏర్పాటు చేస్తామని, ఇప్పుడు పోలీసులతో నిర్బంధాలు ఎందుకు చేపిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టాలని అన్న కెసిఆర్ నేడు అవినీతి చేస్తూ తెలంగాణ ప్రజలకు భయపడి బాత్రూంకు కూడా బుల్లెట్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు వచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధి జయంతి వేడుకలు

### ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసిన కాంగ్రెస్ నేత కొండూరు

*సత్తుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త*

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధి 80వ జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధి విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్



ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొండూరు మాట్లాడుతూ మన దేశ ప్రధానిగా పరిపాలించిన రాజీవ్‌గాంధి ఐటి రంగంలో పునాదులు వేసి, దేశంలో యువతీ యువకులకు ఆ రంగంలో ఎన్నో ఉపాధి కల్పించిన మహా నేత అని అన్నారు. రాజీవ్‌గాంధి జయంతి సందర్భంగా సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో



రోగులకు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో మున్సిపాల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి గణేష్, గౌరి గూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాళ్ళ రాంబాబు, మందపాటి పద్మావతీ జ్యోతి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి, రాఘవరావు, వెంకటరెడ్డి, మానస నాని, రాఘవరావు, కాంతారావు, వెంకటరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వీరస్వామి, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు. అదే విధంగా జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావులు వేర్వేరుగా వెళ్ళి రాజీవ్‌గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పొంగులేటి మామ మాధవరెడ్డి మృతి....

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్, ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మామ కనమతరెడ్డి మాధవరెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడవరం గ్రామంలో మృతిచెందారు. ఆయన మృతి వార్త తెలుసుకుని సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, రాష్ట్ర డిసిసి ప్రచార కార్యదర్శి కోటూరి మానవతారాయ్, అశ్వారావుపేట నియోజకవర్గ



కాంగ్రెస్ నాయకులు జారే ఆదినారాయణ తదితరులు స్వగ్రామమైన ప్రగడవరంకు ఆదివారం వెళ్ళి మాధవరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# మీ సేవ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు సిద్ధం

### - రాష్ట్ర జేపసి నిర్ణయం

*తల్లాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ నిర్వాహకుల సమస్యల పట్ల నిర్లిప్త ధోరణి అవలంబించటాన్ని నిరసిస్తూ త్వరలో మీ సేవ సమస్యల డిమాండ్ల సాధన కోసం బంద్ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం హైద్రాబాద్‌లో డిమాండ్ల సాధన కోసం జేఏసి ఆధ్వర్యంలో 33 జిల్లాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2015లో మీ సేవ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చి నేటి వరకు కార్యరూపం దాల్చలేదని అప్పట్నుండి సమస్యలు అలాగే ఉన్నాయని దీంతో కొన్ని మీసేవ సెంటర్ల నిర్వాహకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని సమావేశం అభిప్రాయపడింది. 2018లో కూడా మీ సేవ నిర్వాహకులు బంద్‌కు పిలుపునివ్వగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి బంద్‌ను విరమింపజేశారు తప్ప సమస్యలు మాత్రం ఒక్కటి కూడా పరిష్కరించలేదని సమావేశం అభిప్రాయపడింది. మీ సేవ ద్వారా 2017 డిసెంబర్ నాటికి రూ. 10 కోట్ల లావాదేవీలు జరగటంతో ఐటి రంగానికి సంబంధించి రాష్ట్రానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చింది తప్ప రూ. 10 కోట్ల లావాదేవీలు చేసిన వారికి





ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. ప్రభుత్వం మీ సేవ నిర్వాహకుల కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, రేషన్ కార్డు సర్వీస్‌ను పునరుద్దరింపజేయాలని, ప్రధానంగా గతంలో లాగా బ్యాంక్ నుండి ఋణం పొందేందుకు రైతులకు పహాణిలు, 1బిలు సర్వీస్‌లను పునరుద్ధరించాలని, అలాగే ధరణి సర్వీస్‌లను కేవలం మీ సేవలోనే వర్తింపజేయాలని ముందుగా తహశీల్దార్లకు, ఆపై కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించిన అనంతరం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని, ప్రభుత్వం సమస్యలు పట్టించుకోకపోతే సమ్మెకు దిగాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బైరా శంకర్, దేవేందర్, గుట్టమీద రాములు, యర్రొళ్ళ బాలరాజు, ఉదయ్‌కుమార్, ఆర్‌జి. కాక, మోహిద్దీన్, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాజం శ్రీనివాసరావు, వేణుగోపాల్‌రెడ్డి, సీతయ్య, వెంకటరెడ్డి, చిర్రా నాగన్న, బచ్చోడు అశోక్, పాలేరు వెంకటరెడ్డి, రాజేష్, సంతోష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

*తల్లాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కొడవటిమెట్ల ఎంపిటిసి సభ్యులు ఇస్నేపల్లి యేసయ్య, దాసు ఆదివారం వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్ర నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము బీఆర్ఎస్ పార్టీలో చేరినామని, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే సండ్రతోనే తమ పయనమన్నారు.







## మహిళా కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరించిన డాక్టర్ మట్టా



*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా చెన్నూరు గ్రామ వ్యవసాయ ప్రాంతంలో మిరప చేను రైతు మహిళా కూలీలను కలుసుకుని, వారి రోజు వారీ కూలీ వేతనం, పని వేళలు, కుటుంబ ఆర్థిక, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ



*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా చేసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండి శ్రీనివాసరావుగౌడ్, రాష్ట్ర నాయకులు చెన్నారావు, దాసరి కృష్ణ, మురళి, రాము, సైదులు, బెజవాడ నాగయ్యతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు



*చిన్నగూడూరు/మరిపెడ, ఆగస్టు20, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్యుతరావుల ఆధ్వర్యంలో భారీ గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పిటిసి శారధరవీందర్, మున్సిపల్ చైర్మన్ సింధూరరవినాయక్, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వెంకన్న, కుడితి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు సుజాతవెంకన్న, స్రవంతి, భద్రయ్య, శ్రీనివాస్, గణేష్, హాతిరామ్, బిక్షం, కోఆప్షన్ సభ్యులు మక్సూద్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: బ్రహ్మయ్య

*నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*
నిరంతరం ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలనినేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. ఆదివారం బైరవునిపల్లి గ్రామం లోని కొత్తకాలనీ నందు నూతనంగా నిర్మించిన క్రైస్ట్ చర్చిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్యకు క్రైస్ట్ చర్చి బాధ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ క్రైస్ట్ చర్చి అభివృద్ధి కోసం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి విరాళంగా ఇచ్చిన రూ.3లక్షల



ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఎల్లవేళ్ళలా ప్రజలకు అందబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి అండగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం, అనారోగ్యంతో బాధపడుతున్న చిరువేరు నాగరాజును ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, బైరవునిపల్లి ఎంపిటిసి మెంబర్ మరికంటి ఉమారాణి, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వర్లు, మండల బిసి సెల్ అధ్యక్షుడు మల్లెబోయిన శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కనకబండి మధుసూదనరావు, క్రైస్ట్ చర్చి పాస్టర్ విజయరామరాజు, గ్రామ రైతుబందు అధ్యక్షుడు బొల్లం సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు పెద్దపాక వెంకటేశ్వరరావు, మల్లెబోయిన వీరబాబు, రేపాల మురళీకృష్ణ, మల్లెబోయిన సైదులు, పెద్దపాక సత్యం, క్రైస్తవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి నియోజకవర్గ స్థాయి సమావేశం

*ప్రభాతవార్త ఖమ్మం రూరల్ : ఆగస్టు 20*
బిజెపి నియోజకవర్గ స్థాయి సమావేశం ఏదులాపురంలోని కి సాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఒడిస్సాలోని బ్రహ్మగిరి ఎంఎల్ఎ ఎల్.బి.మహాపాత్రో ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. బిజెపి కేంద్రకమిటీ పిలుపు మేరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎల్ఎ ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో ఏడు రోజుల పర్యటనకు ఆయన వచ్చారు. ఈ సందర్బంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో కుటుంబ పాలన, అవినీతి పాలన, నియంతృత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు విశ్వసించరని అన్నారు. తెలంగాణలో బిజెపి మాత్రమే ప్రత్యామ్నాయం అనిఈ మేరకు కార్యకర్తలు కష్టించి పని చేయాలని, అన్ని పోలింగ్ బూత్‌లో బిజెపి



అభిమానులను గుర్తించి బూత్ కమిటీలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ నెల 27న మమాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా మోడీ 9 ఏండ్ల పాలన విజయాలను వివరించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బహిరంగ సభను జయప్రదం చేసేందుకు పాలేరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేంద్రరావు, బిజెపి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్‌రెడ్డి, విజయరెడ్డి, ఎస్‌సి మోర్చా జిల్లా, అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, మల్లారెడ్డి బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నలమాస శ్రీనివాస గౌడ్, దాసరి వెంకటేశ్వర్లు రాసాల రవి, పాగర్తి సుధాకర్, వేగినాటి రాంబాబు, కొమరబత్తిని వెంకన్న, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉన్నం

*నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*



ఇటీవల పైనంపల్లి గ్రామంకు చెందిన కుక్కల రుక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతిని పురస్కరించుకుని ఆదివారం పైనంపలి గ్రామం నందు జరిగిన దశదిన కార్యక్రమంలో మృతురాలు కుక్కల రుక్కమ్మ చిత్రపటంకు నేలకొండపలి్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పైనంపలి్ల పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతుబందు డైరక్టర్ మారగాని పద్మారావు, బిఆర్ఎస్ నాయకులు తాళ్ళూరి సత్యనారాయణ, కొండ రమేష్, షేక్.మౌలానా, కుక్కల మహేందర్, కుక్కల ఇస్సాక్, కుక్కల ఏసు, సూరేపల్లి విద్యాసాగర్, మండల సోషల్ మీడియా కార్యదర్శి పిడమర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## 56వ రోజుకు పార్టుటైమ్ దీక్షలు



*నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*
తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేస్తున్న రిలేనిరాహారదీక్షలు ఆదివారం నాటికి 56వ రోజుకు చేరాయి. పార్టుటైమ్ స్వీపర్‌లకు కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, తొలగించిన స్వీపర్‌లను విధులలోకి తీసుకోవాలని, చనిపోయిన స్వీపర్‌ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, రూ.15లక్షలు ఇన స్రెన్స్ చెల్లించాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. ఈ రిలేనిరాహారదీక్షలో ప్రభుత్వ పార్టుటైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమామ్‌ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్లావత్ బాల్య, నాయకులు బి.రాములు, వై.బాలయ్య, టి.అంజయ్య, పుల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం కృష్ణ కుటుంబానికి అండగా ఉంటా ..

### - రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసిన రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు ఆగస్ట్ 20 ప్రభాతవార్త*
ఇటీవల కొరటికల్ గ్రామానికి చెందిన యువ రైతు అన్నం కృష్ణ అప్పుల బాధ తాళలేక పురుగుల మందుతాగి వ్యవసాయ బావి వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం మృతుని దశదిన కర్మకు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి అండగాఉంటానని హామీ ఇచ్చారు. మృతుని ఇద్దరు కుమార్తెలకు చొరొక రూ.లక్ష చొప్పున రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాల వెంకన్న, పందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలు



*కొండమల్లేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త*
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలోగల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఉన్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పిసిసి కార్యదర్శి, పిఏసిఎస్ ఛైర్మన్ డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, అందుగుల లింగయ్య, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఖైజర్‌ఖాన్, వరికుప్పల శ్రీనివాస్, కందుల వెంకట్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కొర్ర నాగరాజు, నాయకులు ఎండి ఖధీర్, రమావత్ సేవా నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



*త్రిపురారం,20ఆగష్టు,ప్రభాతవార్త:*
భారత మాజి ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కర్‌నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తి కాపాడటంతోపాటు ఐటిరంగ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని, ఆయన స్పూర్తితో నేటి యువత పనిచేయాలని అన్నారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, సర్పంచ్ వీరయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పిబి.రవి, నాయకులు బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ, వెంకన్న ,సైదులు, అమరేందర్‌రెడ్డి, రామకృష్ణ, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు 'గడల' సూపర్‌హిట్

**కొత్తగూడెం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

"అతడే ఒక సైన్యం... ఆయన జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు... తన సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత దగ్గరయ్యారు... తన పేరుతోనే ట్రస్టును ఏర్పాటు చేశారు... అందరికీ వైద్యం, విద్య, ఆరోగ్యం, ఉపాధి ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఒక్కడిగా మొదలైన ఆయన ప్రస్థానం ఇప్పుడు వేలాది మందికి చేరింది... తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలనే



తపన... ఎన్నో ఒడిదుడుకులు... ఎక్కడికి వెళ్లినా... ఏం చేయాలని చూసినా ఎవరో ఒకరు అడ్డుపడే వారే... తాను సేవ చేయాలని చూస్తే... అందులో కూడా లొసుగులు చూపించి అడ్డుపుల్లలు వేసే వారే... అయినా ఆయన ఆగలేదు... నిరంతర శ్రామికుడిలా నడుం బిగించారు... అట్టడుగున ఉన్న వారి కోసం ఒక సైనికుడిలా కదిలారు... తాను వేసిన తొలి అడుగు ప్రజా సేవకే అనే ఒక మార్క్‌ను చూపించారు.... "గడల... కేరాఫ్ సేవా కార్యక్రమాలు" అనే స్థాయికి ఎదిగారు... ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్నారు... అయినా జీవితంలో ఏదో ఒక వెలితి ఉందని గ్రహించి కనీసం కార్పోరేట్ స్థాయి వైద్యం కూడా చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజల కోసం ఆయన కార్పోరేట్ ఆస్పత్రులనే పల్లెలకు పంపించారు. మెగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల జబ్బులకు సరైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు... అంతటితో ఆగకుండా

- పెద్ద ఎత్తున గడలకు నిరాజనం పట్టిన జనం
- తొలిరోజు 23వ వార్డులో విస్తృత పర్యటన
- హారతులు ఇచ్చి ఆహ్వానించిన ఆడపడుచులు
- జనసంద్రంలా మారిన గడల పర్యటన

మెగా జాబ్‌మేళాను కూడా ఏర్పాటు చేశారు... ఇలా చెప్పుకుంటు పోతే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నెన్నో ఉన్నాయి..."

**- గడపగడపకు 'గడల' సూపర్‌హిట్...**

ఆదివారం నాడు తొలిరోజు గడపగడపకు గడల కార్యక్రమం సూపర్‌హిట్ అయింది. గడపగడపకు గడల ఇంటింటికీ కొడుకులా నినాదంతో జీఎస్ఆర్ ట్రస్టు అధినేత, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ప్రారంభించిన కార్యక్రమం తొలిరోజు సూపర్‌హిట్ అయింది. సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. 23వ వార్డు సూర్యోదయ స్కూల్ తమ స్వగృహం నుంచి మేళతాళాలతో కార్యక్రమం ప్రారంభించారు. వార్డులో దారి పొడవునా ఇళ్ల వద్ద పలువురు మహిళలు ఎదురేగి గడలకు బొట్టు పెట్టి హారతులిచ్చి స్వాగతం పలికారు. కొందరు హారతి ఇచ్చి బొట్టు పెట్టి ఇంట్లోకి ఆహ్వానించి దీవించారు. ఓ అన్నలా.. ఓ కొడుకులా తమ తోడబుట్టినోడిలా ఆదరించారు. వార్డులో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొన సాగింది. గాయత్రి హాస్పిటల్‌లో డాక్టర్ అల్లూరి నాగరాజు వద్దకు వెళ్లి ఆయన పాదాలకు నమస్కరించి గడల శ్రీనివాసరావు దీవెనలు అందు కున్నారు. వారునడలో ఒకచోట చిన్న



పిల్లలు గడలకు హారతి పట్టి బొట్టు పెట్టి దీవించారు. అలాగే సీఎస్ మెమోరియల్ ఆస్పత్రిలో డాక్టర్‌ను కలిసి వచ్చారు. ఇలా గడపగడపకు వెళ్తూ అందరినీ గడల ఆకట్టుకున్నారు. గడల జిందాబాద్... గడల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జీఎస్ఆర్ యువసేన సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతీ మహిళను అమ్మా... అక్కా... చెల్లి అంటూ పలకరిస్తూ గడలకు మహిళల్లో ఓ తోడబుట్టినోడుగా, ఓ కొడుకులా మహిళలు ఆదరించారు. దీవించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, మోదుగు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు 5057 ధరఖాస్తులు

- నేడు పాల్వంచలోని భద్రాద్రి ఆడిటోరియంలో లక్కీడ్రా
- పకడ్బందీగా డ్రా పద్ధతిన షాపుల కేటాయింపు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు
- విలేఖరుల సమావేశంలో జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య వెల్లడి

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

జిల్లాలో ఉన్న 88 మద్యం షాపులకు సంబంధించిన ధరఖాస్తుల టెండర్ల ప్రక్రియ ఈ నెల 4 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని, మొత్తంగా జిల్లా వ్యాప్తంగా 5057 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఆబ్కారీ ఆధికారి జానయ్య వెల్లడించారు. స్థానిక ఆబ్కారీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. జిల్లాలో ఉన్న 88 మద్యం షాపులను రిజర్వేషన్ల వారీగా కేటాయింపులు చేశారని, వాటి కోసం వచ్చిన ధరఖాస్తులలో లక్కీ డ్రా ద్వారా కేటాయించి ఎవరైతే పేరు వస్తుందో వారికిమాత్రమే షాపులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. పాల్వంచలోని టీఎస్‌జెన్కో




హౌసింగ్ కాలనీలోని భద్రాద్రి ఆడిటోరియంలో సోమవారం ఉదయం 11 గంటలకు లక్కీడ్రా ఉంటుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎవరు ఎలాంటి గొడవలు, కొట్లాటలకు పాల్పడకుండా ఉండేలా చూస్తున్నామన్నారు. పారదర్శకంగానే ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మద్యం షాపులకు ఎవరైతే ధరఖాస్తులుచేసుకున్నారో వారంతా తప్పక హాజరుకావాలని ఆయన సూచించారు.

## వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణ పనులకు రేగా కాంతారావు శంకుస్థాపన

### పినపాక నియోజక వర్గాన్ని సస్యశామలం చేస్తాం
### ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చొప్పాల గ్రామ పంచాయతీలో సుమారు 18.6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణ పనులకు తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపా నియోజక వర్గాన్ని సస్యశామలం చేయడం కోసం సీఎం కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన రైతు పక్షపాతి అని ఆయన పేర్కొన్నారు.మండలాన్ని అన్నివిదాలుగా అభివృద్ధి చేస్తున్నానని ఆయన అన్నారు.తెలంగాణ ప్రభుత్వ సాగు,త్రాగునీరుకు అదిక ప్రాధాన్యం ఇస్తుందని వ్యవసాయం దండగ అన్నచోటే పండుగలా చేసి చూపిస్తున్నారని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతన్నలకు సర్కార్ అందిస్తున్న వరాలు రైతుబంధు,రైతులకు పంట పెట్టుబడి సాయం రైతుభీమా సౌకర్యంతో రైతులు అద్భుతాలు జరుగుతున్నాయని అన్నారు.

### కల్యాణ లక్ష్మి చెక్కులు
## పంపిణీ ఎమ్మెల్యే రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగు నింపాలని



సంకల్పంలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.ఆదివారం కరకగూడెం మండలానికి చెందిన 13 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెలే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబ్డిలకు కొడంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు.పేదల సంక్షేమంకోసం రాష్ట్రప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం,అధికారులు డిప్యూటీ తాసీల్దార్ సంధ్య, ఎంపీడీవో శంకర్,ఆరై షేక్ హుస్సేన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమయ్య,వెంకట్‌రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవ స్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవా యిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, ప్రసాదం వితరణగావించారు.

## నేడు డ్రా పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపు

**- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఈ నెల 4 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలోని 88 షాపులకు ధరఖాస్తులు స్వీకరించడం జరిగింది. మొత్తం 5057 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలయ తెలిపారు. ఆదివారం కేటీపీఎస్‌లోని భద్రాద్రి ఆడిటోరియంలో ఏర్పాట్లు పరిశీలించారు. 21వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు గెజిట్ సీరియల్ నంబర్ ప్రకారం డ్రా తీసే కార్యమ్రం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధరఖాస్తు దారులు ఉదయం 9 గంటలకు భద్రాద్రి



ఆడిటోరియంకు చేరుకోవాలని తెలిపారు. డ్రా తీయడంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై ఆబ్కారీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ డిప్యూటీ కమీ షనర్ జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య, సీఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.